RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 155  మంగళవారం, అక్టోబర్ 07 2025,  పేజీలు - 8  వెల : 3/-




# బీసీ రిజర్వేషన్లు సుప్రీం సంచలన తీర్పు

- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట
- బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల కొట్టివేత
- ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన కేసును కోర్టు డిస్మిస్ చేసినందుకు సంతోషిస్తున్నామన్న భట్టి విక్రమార్క




**న్యూఢిల్లీ:** బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరించింది. తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై వంగా గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. హైకోర్టులో విచారణలో ఉండగా ఇక్కడకు ఎందుకు వచ్చారని పిటిషనర్ తరఫు లాయర్‌ను ప్రశ్నించింది. దీంతో తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించిందని ఆయన బదులిచ్చారు. దీంతో అక్కడ స్టే ఇవ్వడానికి నిరాకరిస్తే ఇక్కడకు వస్తారా అని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో హైకోర్టులో పెండింగ్ ఉన్నందున విచారణకు స్వీకరించలేమని పిటిషన్‌ను కొట్టివేసింది.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 26న జీవో నంబర్ 9 జారీ చేసి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించింది. దీనిని సామాజిక న్యాయంగా వర్ణించింది. ఈ జీవో ఆధారంగా రిజర్వేషన్ల గెజిట్లను పంచాయతీరాజ్‌శాఖ విడుదల చేసింది. ఆ మేరకు తెలంగాణలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు) ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఇతర రిజర్వేషన్లు అన్నీ కలిపి కూడా 50 శాతం రిజర్వేషన్ దాటవద్దని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ప్రస్తావించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన సీలింగ్‌ను ఎత్తివేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఎస్సీలకు15 శాతం రిజర్వేషన్, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ 42 శాతంతో కలుపుకుంటే మొత్తం రిజర్వేషన్లు 67 శాతం అవుతున్నదని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే జీవో 9ను తక్షణమే రద్దుచేయాలని కోరారు. ఈ పిటిషన్‌లో మాధవరెడ్డి, తీన్మార్ మల్లన్న ఇద్దరు కూడా ఇంప్లీడ్ అయ్యారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది.

## భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలి



**హైదరాబాద్:** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణపై అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ మేరకు రెవెన్యూ భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలని సూచించారు. గత 30-40 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖ తరపున వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూముల వివరాలు, వినియోగం, ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన తర్వాత పలు ప్రాజెక్టుల్లో మార్పులు, రద్దులు జరిగిన నేపథ్యంలో వాటి లెక్కలు చూపాలని ఆయన పేర్కొన్నారు.అటవీ శాఖకు రెవెన్యూ శాఖ ఇచ్చిన భూమి, అలాగే అటవీ శాఖ రెవెన్యూ శాఖకు ఇచ్చిన భూములపై వివరాలను రెండు శాఖలు కలిసి నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1138 ఎకరాల అటవీ భూమి కేటాయింపును వేగవంతం చేయాలని తెలిపారు.కేశవపురం త్రాగునీటి పథకం కోసం గతంలో కేటాయించిన 1030 ఎకరాల భూమి ప్రాజెక్ట్ రద్దు చేశారని గుర్తు చేశారు. ఆ భూమిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు బదిలీ చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి, అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీఎఫ్, మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు శుభ పరిణామం



**హైదరాబాద్, అక్టోబర్ 6:** బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టుతీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు.వారి కుట్రలు అర్థం చేసుకోండి: మహేష్సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపును అడ్డుకునే ఉత్సాహాన్ని బీసీలు గమనిస్తున్నారని మహేష్ పేర్కొన్నారు.

## తెలంగాణలో కుండపోత వానలు రానున్న 2 గంటల్లో ఈ జిల్లాల్లో భారీ వర్షాలు



**హైదరాబాద్:** తెలంగాణకు మరోసారి వర్షం హెచ్చరికలు జారీ అయ్యాయి. రాష్ట్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా ద్రోణి ప్రభావం, క్యూములోనింబస్ మేఘాల కారణంగా కొన్ని జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురుస్తాయని చెప్పారు. అలాగే గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో పాటు కొన్ని ప్రాంతాల్లో 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తేదీ ఖరారు ప్రకటించిన ఈసీ!

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్:
- ఈ నెల 13వ తేదీన ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల
- ఆ రోజు నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం.
- ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరణ
- 22న నామినేషన్లను స్క్రుటినీ
- నవంబర్ 11వ తేదీన ఉప ఎన్నిక
- నవంబర్ 14వ తేదీన కౌంటింగ్, ఫలితాల విడుదల




**హైదరాబాద్:** హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిగా మాగంటి సునీతను ప్రకటించి బీఆర్ఎస్ ముందు వరుసలో ఉంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇంకా అభ్యర్థుల వేటలోనే మునిగిపోయాయి. అయితే ప్రచారంలో మాత్రం మూడు పార్టీలు దూసుకుపోతున్నాయి. బీహార్ ఎన్నికల తేదీని ప్రకటించిన ఈసీ. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్ తేదీని కూడా ప్రకటించింది. నవం బర్ 11 జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. దీంతో జూబ్లీహిల్స్ అభ్యర్థిపై కాంగ్రెస్ కసరత్తు చివరి అంకానికి చేరింది. సర్వే ఆధారంగా ముగ్గురు అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేశారు ఇంచార్జ్ మంత్రులు. ఢిల్లీలో సోమవారం జరగున్న స్క్రీనింగ్ కమిటీకి డిటెయిల్స్ పంపనుంది పీసీసీ. రాష్ట్ర నాయకత్వం నవీన్ యాదవ్, బొంతు రాంమోహన్, సీఎన్ రెడ్డి పేర్లు ఫైనల్ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. మరోవైపు తాను కూడా టికెట్ రేసులో ఉన్నానంటున్నారు అంజన్ కుమార్ యాదవ్మరోవైపు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లు, కోఆర్డినేటర్లతో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఎవరికి టికెట్ ఇస్తే పార్టీకి మేలు జరుగుతుందన్న అంశంపై ఆరా తీశారు. సోమవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు సమాచారం

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో 100 శాతం బీసీకే సీటు




**ఢిల్లీ:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో 100 శాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణేష్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో విచారణ జరిగింది. తెలంగాణ తరపున సింఘ్వి , దవే వాదనలు వినిపించారు. ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు బట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి (ఆదివారం) రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది.

## బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**ఢిల్లీ, అక్టోబర్ 6:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. దీంతో పాటు, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కూడా నిర్వహిస్తారు. దీనికి సంబంధించి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది.ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ సారి ఎన్నికల ప్రక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ

## స్వచ్ఛాంధ్ర నా బాధ్యత



**విజయవాడ:** స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్నచూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కి చెప్పారు.విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ స్వచ్ఛతను పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు..అపరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం

## హైకోర్టులో తేల్చుకుంటాం

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల అంశంపై ఎలాంటి మెరిట్స్ లోపలికి వెళ్లలేదని ఎమ్మెల్సీ తెలంగాణ రాజ్యాధికారి పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న తెలిపారు. హైకోర్టులో కేసు ఉన్నందున హైకోర్టుకు వెళ్లమని సుప్రీంకోర్టు సూచించిందని పేర్కొన్నారు. ఇది సర్కార్ విజయం కాదని వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో కాదు, హైదరాబాద్‌లోనే తేల్చుకుంటామన్నారు.42 రిజర్వేషన్లు రాకపోతే బీసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రేపు హైకోర్టులో ఇలాంటి పరిస్థితి ఉండదన్నారు. అప్పటి ప్రధానమంత్రిని ఒప్పించి పార్లమెంట్లో బిల్లును పాస్ చేసుకుని రిజర్వేషన్లుకల్పించారు, కానీ మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదన్న విషయం గ్రహిస్తే మంచిదని సూచించారు.బీసీలను పిచ్చోళ్ళు చేస్తున్నారని దుయ్యబట్టారు. రెడ్డి సోదరులకు విజ్ఞప్తి బీసీలకు రిజర్వేషన్లు ఆపొద్దు.. ఒకవేళ ఆపితే తెలంగాణలో భారీ ఉద్యమం వస్తది. దాని పరిణామాలు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడడం లో అందరూ బాగస్తులుకావాలి.

**- వరదరాజాపురం శ్రీశ్రీ వరద రాజా బూనిల దేవస్థానానికి లక్ష రెండు వేల రూపాయలు విరాళం అందించినా అక్కల సురేష్**

**- 600ల సంవత్సరాల పురాతనమైన ప్రతిష్ట కలిగినా వరదరాజ బూనిల సమేత ఆలయం**









**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కి చెందిన అక్కల సురేష్ వరదరాజపురంలోని శ్రీశ్రీశ్రీ బూనీలా సమేత వరదరాజస్వామి దేవస్థానం 600 సంవత్సరాల పురాతనమైన ఆలయం.అనేక దశాబ్దాలుగా భక్తుల కోరికలు తీరుస్తూ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రంగా వరదరాజస్వామి ఆలయం అభివృద్ధి చెందుతుంది.అలాంటి పుణ్యక్షేత్ర ఆలయానికి నా వంతుగా అక్షరాల లక్ష 2 వేల రూపాయలు(102000/-) ఆలయ అభివృద్ధి పనుల గురించి వరదరాజస్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ ప్రొద్దుటూరి గోపాల కృష్ణ ఇవ్వడం జరిగింది.మన దేవాలయాలను సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధి పనుల గురించి సహకరించాలని కోరుకుంటున్నాను అని అక్కల సురేష్ కుమార్ తెలిపారు.

# ఆర్ఎస్ఎస్ పథ్ సంచాలన్ ర్యాలీ







**వాస్తవ తెలంగాణ వెల్దుర్తి సోమవారం అక్టోబర్ 06**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొనిసోమవారం వెల్దుర్తి లో ఆర్ఎస్ఎస్ చేపట్టిన భారీ ర్యాలీ( పథ్ సంచాలన్) కార్యక్రమం ఎంతో దేశభక్తిని చాటింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుండి ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన రూట్ మార్చ్ పుర వీధుల్లో కొనసాగింది. ఆర్ఎస్ఎస్ ఎర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో వందలాది మంది హిందూ వాదులు ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు, నిర్వాహకులు,యువకులు పాల్గొని తమ దేశభక్తిని చాటారు.. దేశ రక్షణ కోసం పాటుపడేదే ఆర్ఎస్ఎస్ అని సందర్భంగా వక్తులు తమ ప్రసంగంలో తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సంఘం సభ్యులు అశోక్ కుమార్ గౌడ్ అరికెల వెంకటేశం టైలర్ పోచయ్య వేణు టైలర్ రమేష్ సభ్యులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

**- డీ కొట్టిన బులెరో..బస్సులో 20 మంది విద్యార్థులు**

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
20 మంది విద్యార్థులను స్కూల్ నుండి ఇంటికి తీసుకొని వెళుతున్న క్రమంలో స్కూల్ బస్సు యు టర్న్ తీసుకుంటుండగా తూప్రాన్ నుండి మేడ్చల్ వెళ్తున్న బులెరో వాహనం ఢీ కొట్టడంతో ముగ్గురు విద్యార్థులకు గాయాలు కాగా మిగతావారికి స్వల్ప గాయాలు అయ్యాయి.స్థానికుల వివరాల ప్రకారం మేడ్చల్ సైబరేజ్ స్కూల్ బస్సు విద్యార్థులను ఇంటికి తెలుసుకెళుతున్న క్రమంలో కల్లకల్ లోని బంగారమ్మ ఆలయం వద్ద యు టర్న్ తీసుకుంటుండగా వేగంగా వచ్చిన బులెరో వాహనం ఢీ కొట్టడంతో విద్యార్థులకు గాయాలు అయ్యాయి ఈ ఘటన ఎదురుగా ఉన్న షాపు సీసీ కెమెరాల లో రికార్డ్ అయ్యేది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..






# శ్రీ తుల్జా భవాని మాత నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, విఠల్ నాయక్







**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ఆధ్వర్యంలో కాప్రా నాయక్ నగర్ బంజారా కాలనీ లో ఏర్పాటు చేసిన శ్రీ తుల్జా భవాని మాత నిమర్జన కార్యక్రమానికి కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ముఖ్య అతిథిగా హాజరుకాగా, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ – కాప్రా నాయక్ నగర్ కాలనీ వాసులచే నిష్ఠగా, భక్తి విశ్వాసాలతో పూజలందుకున్న శ్రీ తుల్జా భవాని మాత అమ్మవారి నిమర్జన కార్యక్రమానికి ఆహ్వానించిన జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కి ధన్యవాదములు తెలిపారు. అమ్మవారి కృపతో డివిజన్ ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పూజించానన్నారు. శ్రీ దేవీ శ్రన్నవరాత్రుల రోజుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు,జిల్లాఏ ఎం సి మాజీ డైరెక్టర్ శ్రీ కొబ్బనూరి కొబ్బనూరి నాగరాజు , డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, తన్నీరు శ్రీహరి, పొట్టు బాబురావ్,ఉప్పల వినోద్ కుమార్, జి సత్యనారాయణ, జి బాలయ్య, ఆకుల సంతోష్,సంతోష్ చారి, మూర్తుజా, జి రాజు, మనోజ్ కుమార్, రాకేష్, దయాకర్, జి హరిబాబు, విజయ్, మానస్ తదితరులు పాల్గొన్నారు.

# చక్రిపురం కాలనీలో 30 లక్షలతో నూతన డ్రైనేజీ పనులు ప్రారంభం



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం లో గతంలో డ్రైనేజ్ సమస్యపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి మంజూరు చేయించడం జరిగింది. వెంటనే పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ మరియు టిఆర్ఎస్ నాయకుడు మొగలి రావు రెడ్డి, కాలనీ అధ్యక్షుడు గడ్డల పాండు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి సోమస్వామి అశోక్ కాలనీ ఉపాధ్యక్షులు కొండారెడ్డి కాలనీ సహదేవ గౌడ్ వినోద్ నాయి, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొని పనులు పరిశీలించారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో కుషాయిగూడ లో వరద నీటి కాలువ పనులు ప్రారంభం

**12 లక్షలు 50 వేల వ్యయంతో స్టామ్ వాటర్ పైప్ లైన్ నిర్మాణం**



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కుషాయిగూడ కుమ్మరి బస్తీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో మంజూరు అయిన 12 లక్షల 50 వేల తో వరదనీటి పైప్ లైన్ నిర్మాణం పనులు సోమవారం ప్రారంభమయ్యాయి.మూడు నెలల క్రితం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ వార్డు కార్యాలయం కుమ్మరిబస్తీని సందర్శించిన క్రమంలో వరద నీటి కాలువ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం మూలంగా నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కుటుంబాలు విన్నవించుకున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో స్థానిక కుటుంబాలు మహిళలు కుషాయిడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పనగట్ల చక్రపాణి గౌడ్, యాదయ్య, చల్లవెంకటేష్, నల్లచెరువుల జనార్ధన్, కిషోర్, సాయికిరణ్, నరసింహులు, నందు, పిట్ల రాజు, సాయినాథ్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సారా అనిల్ ముదిరాజ్, మొగిలి రాఘవరెడ్డి, జై కృష్ణ, శ్రీశైలం, దాసరి కనకయ్య, సంపత్, శేఖర్ నాయక్, వెంకటేష్, సాయిబాబ, ప్రసాద్ రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి నిమర్జనం .



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**శ్రీ దుర్గా శరన్నవరాత్రులలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పద్మనగర్ ఫేస్– 2 లో రోడ్ నెంబర్ 21 లో అమ్మ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. అమ్మవారి యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని తెలిపారు. పుట్ట భూలక్ష్మణ్ మాట్లాడుతూ అమ్మవారి నిమర్జనానికి సహకరించిన యూత్ సభ్యులందరికీ మరియు మహిళ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 11 రోజులు అమ్మవారికి అలంకరించిన చీరలను వేలంపాటలో అమ్మడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, భాగ్యలక్ష్మి, ఆదిత్య ,గిరి, రాందాస్, చోటు, గణేష్, సిద్దు, చందు , యోగ శశాంక్, రియాన్, ముస్కాన్,మేహక్, సమీర్, సంధ్య, గౌతమి, సరిత, జాను, మరియు అమ్మ భవానియూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# స్కూటీని వెనుక నుంచి ఢీ కొట్టిన కంటైనర్

**- భార్య మృతిభర్తకు తీవ్ర గాయాలు**




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** స్కూటీని వెనుక నుంచి కంటైనర్ ఢీ కొనగా భార్య అక్కడికక్కడ మృతిచెందగా భర్త కు తీవ్ర గాయాలైన ఘటన మేడ్చల్ పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం అత్వెల్లి లో నివాసం ఉంటున్న అంబటి శ్రీను, అంబటి కళావతి (35) మేడ్చల్ నుంచి స్కూటీ మీద ఇంటికి వెళుతుండగా ఐటిఐ సమీపంలో వెనుక నుంచి కంటైనర్ ఢీ కొట్టింది. దీంతో వారు కిందపడగా కళావతి మీద నుంచి కంటైనర్ వెళ్ళగా అక్కడికక్కడే మృతి చెందింది. శీనుకు తీవ్ర గాయాలయ్యాయి. తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట మండలం పూజారి పల్లం గ్రామానికి చెందిన శీను మేడ్చల్ కు వచ్చి డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అపూర్వ రాగం

ప్రణాళునికి కొద్దికొద్దిగా స్వస్థత చేకూరుతున్నది. మాధవుని పరిచర్యలతో అతనిలో మానసిక పరివర్తన కూడా కలుగుతున్నది. కానీ, మనసు అంత మంచిది కాదు. ఎంత మధురమైన పదార్థాలను అందించినా.. మదిరకు అలవాటుపడ్డ జిహ్వలా తనకు నష్టాన్ని, కష్టాన్ని కలిగించే విషయాల్లోనే గడపాలనుకుంటుంది. అయినా తథాగతుని శిష్యులు సామాన్యులు కారు. పొగరుబోతు కోడె దూడను లొంగదీసుకునే ఒడుపును ఎరిగిన రైతుల్లాగా మనసును మచ్చిక చేసుకుని మంచి దారిలో పెట్టగలిగే నేర్పును నేర్చినవాళ్లు. అంత తేలికగా దాన్నిపాడుబడిన నూతిలో నుండి కాపాడిన క్షణం నుంచి ప్రణాళుణ్ని కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు మాధవుడు.ఆడవాళ్లు స్నానాలు చేస్తున్నప్పుడు సిగ్గు విడిచి, గుడ్లప్పగించి చూస్తూ దొరికిపోయి.. చావు దెబ్బలు తిని, ఆపై రాజు గారి సభలో అవమానానికి, దేశ బహిష్కరణకూ గురయ్యాడు ప్రణాళుడు. ఇక జీవించడమే అనవసరమని మరణం శరణుజొచ్చిన వాడిని మాధవుడు కాపాడి, కొత్త జీవితాన్ని ఇవ్వడం కోసం శతధా ప్రయత్నిస్తున్నాడు. విచిత్రం ఏమంటే ఎవరి అందాలను చూస్తూ ఇంతటి తీవ్ర విపత్తును కొనితెచ్చుకున్నాడో.. ఆ రోహా సోదరీమణులే అతణ్ని బావిలో నుండి బయటకు తీసినారు. అతడు తనను చూసిన సంగతి రోహకు తెలియదుబీ ఆమె తనను కాపాడిందని ప్రణాళునికి తెలియదు. వానిది ములక రాజ్యమేనని, దేశ బహిష్కరణకు గురై.. తమ అత్తగారి రాజ్యమైన అశ్మకానికే అతను చేరుకున్నాడని ఆమెకు అస్సలు తెలియదు. ఈ విషయమేదీ మాధవునికి తెలియదు.అతని లక్ష్యం%ొ% గాయపడి ఉన్న ప్రణాళుని మనసుకు, శరీరానికి మేలు చేసి అతణ్ని సవ్యమైన మార్గంలో నడిపించడం

పరగ దుమ్ములోన పంకమ్ము లోనుమలిన దేహ యైన మదగజమ్ము గడ్డి తినిన నేమి ఘనతను వీడదు మంచి వాని లోని మనసు పగిది. (దుమ్ములో స్నానం చేసినా, బురదలో దొర్లాడినా, గడ్డి తిన్నా సరే ఏనుగు గొప్పతనం తగ్గనట్లే.. మంచివాని మనసు కూడా ఉన్నతంగానే ఉంటుంది)ప్రణాళునికి ఈ విధంగా హితబోధ చేసినాడు మాధవుడు%ొ%"ప్రణాళా! మనసును అదుపులో పెట్టుకోలేని వాళ్లు కోరికల నూలు దారాలతో ఆకాశానికి ఎగబాకే వెర్రి ప్రయత్నం చేస్తూ, నిరంతరం దుఃఖిస్తూ, సంసార జలధిలో కొట్టుమిట్టాడుతుంటారు. తాము చేసే తప్పులను దైవానికి అంటగట్టి, కర్మఫలమని, విధి లిఖితమని లేని దైవాన్ని నిందిస్తూ, తమను తాము సమర్థించుకుంటారు. ఉన్న లోకం లేదని భ్రమ పడుతూ, జగం మిథ్య! అహం మిథ్య! అంటూ వెర్రి వేదాంతాలను ఒలకబోస్తూ గడుపుతారు. అజ్ఞానాంధకారంలో విహరిస్తూ, లోకాన్ని తప్పుదారి పట్టిస్తూ ఉంటారు. గౌతమ బుద్ధుని బోధనలను కూడా వక్రీకరిస్తున్నారు కొందరు. అతణ్నిదేవుడని, విష్ణువు అవతారమనీ కట్టుకథలు అల్లుతున్నారు%ొ%"

"అంటే%ొ% బుద్ధుడు దేవుడు కాదా? బుద్ధ భగవానుడు అంటారు కదా!" మాధవుణ్ని అడ్డుకుంటూ అడిగినాడు ప్రణాళుడు."అవును! ఆయన దేవుడు కాదు! తనను దేవుడని పిలవకూడదు అన్నాడు. మనో మాలిన్యాలను త్యజించి, కోరికలను క్రమశిక్షణలో ఉంచి, నిస్వార్థంతో, ప్రేమతో జీవించడమే మానవ జీవితం ఆనందమయం చేసుకోవడానికి మార్గమని ఉపదేశించిన మహనీయ మానవుడు ఆయన" ప్రణాళుడు ఆలోచనలో పడ్డాడు."మరి ఈ సృష్టి%ొ% భగవంతుడు%ొ%""మనిషిలోని భయం, ఆశ, ఊహ భగవంతుని కల్పనకు హేతువులు. తనకు అసాధ్యమైనవి ప్రకృతిలో తారసపడినప్పుడు వాటికి దేవుడని పేరు పెట్టుకున్నాడు. తన కల్పనా శక్తితో రూపాలను సృజించుకున్నాడు. తాను నమ్మిందే నిజమని పలువురిని నమ్మించడానికి సిద్ధాంతాలను, కథలను, పురాణాలను, వేదాలను తయారు చేసినాడు. తన ఆధిక్యతను నిలబెట్టుకునేందుకు బలవంతులను ఆశ్రయించి, బలహీనులను మరింత బలహీనపరిచి, నమ్మకాల భ్రమలో ముంచి, ఇష్టారాజ్యంగా బతుకుతున్నాడు. యజ్ఞమని, యాగమని, జపతపాలని, పశుబలులను, నరబలులను చేయడానికీ వెనుకాడటం లేదు. తాను భ్రమలో జీవిస్తూ లోకాన్ని భ్రమలో ముంచి, నిజమైన ఆనందాన్ని సాధారణ మానవులకు దక్కకుండా చేస్తున్నాడు. కట్టుకథలు అల్లి, తానే దైవాన్నని, దైవ స్వరూపుడనని, దైవానికి ప్రతినిధినని ప్రజలను తప్పుదారిలో నడిపిస్తూ, భయపెడుతూ ఆ భయాన్ని తొలగించే దివ్యశక్తులు తనకు ఉన్నాయంటూ నాటకాలు ఆడుతున్నాడు. మహాత్మా బుద్ధునిలా ఎవరైనా నిజం నిరూపించమని అడిగినప్పుడు తమ నిజస్వరూపం బయటపడుతుందని రక్తపాతానికి

ప్రణాళునికి అంతా అయోమయంగా ఉన్నది. మాధవుడు చెప్పే మాటలు పూర్తిగా నిజమనిపించడం లేదు. అట్లాగని కొట్టిపారేయడానికి వీలు లేనట్లు ఉన్నాయి."మరి రాముడు, కృష్ణుడు దైవాలు కాదా?"అని అడిగినాడు ఒక నిశ్చితాభిప్రాయం కలుగుతుందని."కాదు! తాము దైవాలమని, దైవ స్వరూపాలమని, అవతార పురుషులమని వాళ్లు ఎన్నడూ చెప్పుకోలేదు. మానవ మాత్రులై తమ బుద్ధిబలంతో, వీర్యంతో అసాధ్యాలను సుసాధ్యాలు చేసి చూపినారు. ఆ విషయాలను కథలుగా మలచి, వాళ్లను దైవాలుగా మలచిన వాళ్లు మానవులే. బుద్ధుడిని కూడా దైవమని, అవతారమని, భగవానుడని ప్రచారం చేస్తున్నారు. అధిక సంఖ్యాకులైన మూఢమతులను అల్పసంఖ్యాకులు నమ్మకాల నిచ్చెనలకు వేలాడదీసి కాలం గడుపుతున్నారు. ఈ అల్ప సంఖ్యాకులే ఉన్నత వర్గీయులు%ొ%" "బుద్ధుడు కూడా ఉన్నత వర్గానికి చెందిన వాడే కదా! అతడు రాజు కదా!" మళ్లీ అడ్డుకున్నాడు ప్రణాళుడు."అవును! చిప్పలో నుండి పుట్టిందని ముత్యాన్ని చిప్ప అనలేము కదా! క్షత్రియ వంశ సంజాతుడైన బుద్ధుడు మానవ జీవితంలోని దుఃఖాన్ని చూసి, చలించి, దాని నివారణోపాయాలను కనుగొని, మానవజాతికి అందించినాడు. దేశ విదేశాలను శాంతి ఆయుధంతో జయించినాడు""మరి మనుషులందరూ బుద్ధుని బోధనలను ఎందుకు అనుసరించడం లేదు స్వామీ?" ఏదో అనుమానం మనసు మూలలో పీకుతుండగా ప్రశ్నించినాడు ప్రణాళుడు."జ్ఞానం రుచి లేనిది, స్వచ్ఛమైనది. కానీ, అంత తేలికగా లభించేది కాదు. అజ్ఞానం వివిధ ఆకారాలతో, ఆకర్షణలతో, వన్నె చిన్నెలతో, రుచులతో అలరించి లోబరుచుకొని ఆనందాన్నిస్తున్న భ్రమ కలిగిస్తుంది. దాని ఉచ్చులో నుండి బయటపడటం సామాన్యులకు అసాధ్యం! ఆ భ్రమనే నిజమైన జీవితంగా భావించి, కష్టాలను పరమేశ్వరునికి అనాయాసంగా అంటగట్టి, అశాశ్వతమైన సుఖాలలో మునిగితేలుతూ, దిక్కుతోచని పరిస్థితులను కల్పించుకొని, వాటిని నివారించే దిక్కు భగవంతుడని సంసార మోహాంబుధిలో కొట్టుకుంటున్నాడు. అదే ఆనందం అనుకొని, దేవుడు లేడనే ధైర్యం చేయలేక, భయాలతో, అపనమ్మకాలతో, పాపాలతో, తాపాలతో, కోపాలతో జీవితాన్ని అనుభవించడానికి అలవాటు పడ్డారు. బుద్ధుని జ్ఞానాన్ని, జ్ఞాన బోధను అర్థం చేసుకోవడానికి ఎంతో శ్రద్ధ, మరెంతో ఏకాగ్రత, అంతకుమించిన క్రమశిక్షణ అవసరం" దృఢంగా అన్నాడు మాధవుడు .

"స్త్రీ పురుషుల మధ్య ప్రేమ%ొ%""అది ఆకర్షణ. మోహం. ఇతర పశుపక్ష్యాదుల్లోనూ అది ఉంటుంది. మనిషి ఏర్పరచుకున్న సమాజం, కట్టుబాట్లు, అసమానతల వల్ల స్వేచ్ఛగా కోరికలు తీర్చుకోలేకపోతున్నారు. నిర్బంధ జీవనం వల్ల కోరికల ఉధృతి పెరిగి, ఆశలు అవసరాలై, స్వార్థం తీరని దాహమై, మానవ జీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నది. దీనివల్లనే వర్గపోరు, ఆస్తుల ఆరాటం, కోరికల కోసం వెంపర్లాడటం విజృంభిస్తూ ఉన్నాయి%ొ%"అట్లా బుద్ధుని మార్గాన్ని గురించి ప్రణాళునికి సాధారణమైన మానవానుభవాల ఆధారంగా బోధిస్తున్నాడు మాధవుడు. అతని మాటలు ఆసక్తిజనకంగా ఉన్నాయి కానీ ఎన్నో సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి

%దొంగల్ని వెంటాడిన వీరుని పేరు రాయవగ్గు. అతని భార్య రాయహత్థి. దొంగల దాడిలో గాయపడిన పోటిసుని పరిస్థితి వాళ్లని తీవ్రంగా కలచివేసింది.లేవలేకుండా పడి ఉన్న పోటిసుని వీపు నుండి ఒడుపుగా కత్తిని తీసి, తన తలపాగా చించి, కట్టు కట్టినాడు రాయవగ్గు.

నెమ్మదిగా అపస్మారక స్థితిలోకి పోతున్న అతణ్ని మామూలు మనిషిని చేయడానికి వెంటనే నీళ్ల కోసం చూసినాడు. మిగతా ముగ్గురు వనితలు పరిసరాల్లో ఏదైనా కాలువ ఉందేమోనని వెతుకసాగినారు. అప్పుడు రాయహత్థికి మెరుపు వంటి ఒక ఆలోచన కలిగింది. ఒక మోదుగాకు తీసుకొని అందులో తన చనుబాలు పిండింది. అది చూసి రాయవగ్గు ఆరాధనతో ఆమె పోటిసుని నోట్లో కొంచెం కొంచెంగా ఆ పాలు పోయసాగింది. అతనిలో నెమ్మదిగా కదలిక వచ్చింది. అంతలో మిగతా ముగ్గురు ఆడవాళ్లు దొప్పలలో నీళ్లు తీసుకొని వచ్చినారు.మొఖం మీద నీళ్లు చల్లగానే మెల్లగా కళ్లు తెరిచినాడు పోటిసుడు. కానీ, మాట్లాడలేకపోతున్నాడు."తమ్ముడూ! లే! నీకేం కాలేదు. నీవు మహావీరుడవు. తగిలిన దెబ్బ సామాన్యమైనదే. రక్తం కూడా ఎక్కువగా పోలేదు, లే!" రాయవగ్గుని గొంతులో ఆర్ద్రత, ఆత్మీయత కలగలిసినాయి. రాయహత్థి మనసులో ఆ యువకుని పట్ల అంతకంతకూ అభిమానం పెరిగిపోసాగింది.'భర్త అయితే తనను కాపాడటానికి ప్రాణాలకు తెగించి దొంగలను వెంబడించినాడు సరే, మరి ఈ పిల్లగానికి మాకు ఏం సంబంధం? ఎందుకు మా కోసం ప్రాణాలు పణంగా పెట్టడానికి సిద్ధపడ్డాడు?' అనుకుంటూ పరిపరి విధాలుగా ఆలోచించ సాగింది."అమ్మా%ొ%.." బాధగా మూలిగినాడు పోటిసుడు.అందరి ముఖాల్లోనూ కాంతి నిండింది."నాయనా! లే! మహావీరా! లే!" రాయవగ్గు ప్రేమ నిండిన గొంతుతో మందలించినాడు.రాయహత్థి పోటిసుని అరికాళ్లు రుద్దసాగింది. మిగతా ముగ్గురు వనితల్లో ఒకరైన చంద్రహత్థి కూడా రాయహత్థిని అనుసరిస్తూ అతని అరచేతిని తన చేతులతో రుద్దబోయి ఉలిక్కిపడింది.చంద్రహత్థి పదిహేనేండ్ల పడుచు. వయసు వచ్చిన తర్వాత పరపురుష స్పర్శ అదే తొలిసారి. ఏదో విద్యుత్తు ఆమెలో ఒక్కసారిగా ప్రవహించినట్లు అయింది. మొదటి చూపులోనే అతని పట్ల ప్రత్యేకమైన అభిమానం ఏర్పడింది. ప్రతిక్షణం అతణ్ని చూస్తూ ఉండాలనిపిస్తున్నది. ఇప్పుడు ఈ స్పర్శ ఆమెను తెలియని లోకాల్లో విహరింపజేస్తున్నది. కొంత ప్రయత్నం తర్వాత పోటిసుడు స్పృహలోకి వచ్చినాడు. కానీ, అతడు ఎవరో? ఎక్కడికి పోతున్నాడో చెప్పలేకపోతున్నాడు. ఎక్కువసేపు అక్కడ ఉండటం మంచిది కాదని రాయవగ్గు పోటిసుణ్ని గుర్రం మీద ముందు పడుకోబెట్టి, తాను ఎక్కి, వెనుక భార్యను

# టీడబ్ల్యూజేఎఫ్ లో టీఏజేఎఫ్ సంఘం విలీనం

**-జర్నలిస్టుల సమస్యలపై పోరుకు ఏకమవుదాం**

**-ఐక్య కార్యాచరణతో ముందుకు సాగుదాం**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**






**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..హైదరాబాద్,అక్టోబర్ 06:**తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధన, జర్నలిజం విలువల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ లో తమ సంఘాన్ని విలీనం చేస్తున్నట్లు తెలంగాణ ఆల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీఏజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.రఘురాం, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్, జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 2020 లో ఏర్పడిన తమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పడి జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో జర్నలిస్టు సంఘాలు అనేకం పుట్టుకురావడం, కొన్ని యూనియన్ లు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులను విస్మరించడం వల్ల ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టుల యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తుదని గ్రహించి తాము తమ టీఏజేఎఫ్ సంఘాన్ని ఆ యూనియన్ లో విలీనం చేసి బలం చేకూర్చాలని నిర్ణయించామని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో ఈ రోజు తమ సంఘాన్ని టీడబ్ల్యూజేఎఫ్ లో విలీనం చేస్తూ తాము ఆ యూనియన్ లో చేరుతున్నామని ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తమ సంఘం సభ్యులంతా టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతారని వారు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని వారు ధ్వజమెత్తారు. తామంతా ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిజం విలువల పరిరక్షణ, వృత్తి ప్రమాణాల పెంపుదలతో పాటు జర్నలిస్టుల సమస్యలపై కలిసి పోరాడతామని వారన్నారు. ఇదిలా ఉండగా అనంతరం జరిగిన ఫెడరేషన్ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, టీఏజేఎఫ్ సంఘం తమ టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ లో విలీనం కావడం మంచి పరిణామమని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకులను ఆయన అభినందిస్తూ...వారికి టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు తీరని అన్యాయానికి, అవమానాలకు గురయ్యారని, గత ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష, సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఐక్య కార్యాచరణతో ఆందోళన జరుగుతుందని,దీనికి జర్నలిస్టులంతా ఏకమై కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ చేరిన టీఏజేఎఫ్ నాయకులు శ్రీనాథరావు, షేక్ అహ్మద్, క్రాంతికుమార్ తదితరులకు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటస్వామి, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్,సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను తొలగించాలి,

**- సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
ప్రగతి నగర్ వైకుంఠ దామని అభివృద్ధి చేయాలనీ సీపీఐ అధ్యర్యంలో బుద్ధా భవన్ లోని హైడ్రా ప్రజావానిలో అడిషనల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండలంలో కబ్జాదారులు వెయ్యిల కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలలను ఇష్టరాజ్యాంగ కబ్జాచేస్తుంటే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు. సంతోష్ నాయక్ అనే వ్యక్తి నిజాంపేట్ సర్వే నెంబర్ 191లో 59జిఓ కింద రిజిస్ట్రేషన్ చేసిందే కాకుండా దాదాపు 200గజాలు కబ్జా చేసి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణం పడుతున్నారని ఎన్నిసార్లు పిర్యాదు చేసిన రెవిన్యూ, మున్సిపల్ అధికారులకు చీమ కూటినట్లు కూడా లేదు పైగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను కలెక్టర్ కి ఇచ్చే రిపోర్టులో సంతోష్ నాయక్ బిల్డింగ్ పూర్తిగా తొలగిచ్చినట్లు ఇచ్చాడు అంటే అధికారుల పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.అని అన్నారు. ఇక్కడ బిల్డింగ్ అట్లే వుంటుంది. కానీ ఆర్.ఐ కూల్చినట్లు రిపోర్టులు కలెక్టర్ కి పంపిస్తాడు. మనం ఎలా రాస్తే అదే ఫైనల్ అనే భ్రమలో కొంతమంది అధికారులు వున్నారు. కానీ గతంలో ఎర్ర కుంటలో మాజీ కమిషనర్ ఏమైదో, గతంలో నిజాంపేట్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీదేవి ఏమైందో గుర్తు పెట్టుకోవలని వారు గుర్తుచేశారు. అలాగే నిజాంపేట్ ఇందిరమ్మ ఇల్లు ఫేస్ -3 బ్లాక్ -21,22 వెనక జరుగుతున్న ప్రభుత్వ స్థలం ఆక్రమించి చేస్తున్న అక్రమ నిర్మాణం దసరా పండుగ ముందు ఆగింది. పండగ సందర్భంగా ఇప్పుడు మళ్ళీ కొనసాగుతుంది. అని గుర్తు చేశారు. అలాగే అక్రమ షెడ్లు ఎక్కడ పడితే అక్కడ ప్రగతి నగర్ జగన్ స్టూడియో దగ్గర కూడా చేస్తున్నారు అని పిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ బొజ్జ సరితకి చీమ కూటినట్లు కూడా ఐయితలేదు. కొద్దిగా దానిపై దృష్టి పెట్టి పరిశీలించాలని వారు గుర్తు చేశారు. ఒక వైపు ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే సాధారణ ప్రజలు మరణించిన తరువాత వారి అంతక్రియలు చేయడానికి గత కొంత కాలంగా ఉపయోగిస్తున్న ప్రాంతాని కూడా కబ్జా చేస్తే స్థానిక నాయకులు తప్ప, ఒక అధికారి ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకులు అటి సమస్యను పరిస్కారం చేయకపోవడం అంటే ఓటు రాజకీయలు తప్ప ప్రజాసమస్యలతో సంబంధం లేదు అని నిర్ధారణ అవుతుంది అని అన్నారు. కనుక పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పొన్నికంటి దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కి నాయకులకు వారధి కాలనీ కమిటీలు.. మాజీ వార్డ్ సబ్యులు సాయినాథ్ గౌడ్., అనంత్ రెడ్డి,హరిబాబు మాజీ కౌన్సిలర్., యువ నాయకులు రాహుల్ రెడ్డి.

**- ఎన్ విజయ్ ఐదవ సారి అధ్యక్షుడు ఐక్యతాకూ నిదర్శనం**






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ సాయి సంజీవ్ నగర్ కాలనీలోని నూతనకాలనీ కమిటీ ఎన్నికలు కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించబడినాయి. ఈ ఎన్నికల్లో మిత్రుడు ఎన్ విజయ్ ప్రెసిడెంట్ గా ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు మాజీ వార్డ్ మెంబర్ చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు.అలాగే ప్రధాన కార్యదర్శిగా కే ధనుంజయ, ట్రెజరర్ గా లక్ష్మీ ప్రసాద్ తో పాటు ఉపాధ్యక్షులుగా పి. రమేష్, కె. రవిచంద్ర, ఆర్గనైజింగ్ సభ్యులుగా చందన్ కుమార్, పి. హరి, బి. అజయ్, ప్రశాంత్ రెడ్డి,జాయింట్ ట్రెజరర్ గా కిషోర్ బాబు, చందన్,జాయింట్ కార్యదర్శులు గా వి. తిరుమల్లేశ్, శివ ప్రసాద్,సాంస్కృతిక కార్యదర్శులుగా బి. రఘు, పి. కార్తిక్, స్పోక్స్ పర్సన్ గా కె. సత్యదేవ్,విమెన్స్ విం?గ్ సభ్యులుగా మౌనిక, సీమా కుమారి, దివ్య తేజశ్వి, స్వర్ణ రెడ్డి,సలహాదారులుగా బి. శ్రీనివాస్ రావు, జి. నారాయణ, బి. సుధాకర్, ముఖ్య అతిథి: శ్యామ్ తివారి గా ఎన్నిక కావడం పట్ల ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హరిబాబు, అనంతరెడ్డి , వెంకట్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు రాహుల్ రెడ్డి పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించడం జరిగింది.

# 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి తుగ్లక్ పరిపాలన చేస్తూ మోసం'

**మక్తల్, అక్టోబర్ 06 :** త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా తెలియపరచడంతో పాటు ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారంగా ప్రజలకు ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలందరికీ చేరువయ్యేలా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉన్నదని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం మక్తల్ నియోజకవర్గంలోని నర్వా మండల కేంద్రంలో నర్వ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నర్వ భారత రాష్ట్ర సమితి స్థానిక సంస్థల ఎన్నికల కార్యకర్తల కార్యాచరణ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారంగా రాష్ట్ర ప్రజలకు ఇవ్వవలసిన బాకీలన్నింటిని, కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత, ప్రతి భారత రాష్ట్ర సమితి కార్యకర్తపై ఉందని బాకీ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో, మహిళలకు నెలకు రూ.2500, 22 నెలల పరిపాలనలో రాష్ట్రంలోని ఒక్కొక్క మహిళకు 55 వేల రూపాయలు బాకీ ఉన్న విధంగా, మహిళామణులందరికీ తెలియపరిచే పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విధంగా బాకీ కార్డును ప్రతి హామీలన్నింటినీ అరచేతిలో ఆకాశాన్ని చూపించే విధంగా, రాష్ట్ర ప్రజలకు, పగటి చుక్కలు చూపించి అధికారంలోకి వచ్చిన వెంబడే ఇచ్చిన హామీలను అమలు పరచడంలో, ప్రభుత్వం ఘోరంగా విఫలమైన విషయాన్ని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలందరికీ కండ్లకు కట్టినట్టుగా చూపించాలన్నారు.తుగ్లక్ పరిపాలన చేస్తూ మోసం..రాష్టంలో కాంగ్రెస్ తుగ్లక్ పరిపాలన చేస్తూ, ప్రజందరిని మోసం చేస్తున్న విషయాన్ని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా ముందుకు వెళ్లి, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంపై, పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల ఫలితాలే వారి దొంగ హామీలకు గుణపాఠంగా నిలవాలని సూచించారు. రాబోయే స్థానిక పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సంస్థ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థుల విజయానికి, ఒక సైనికుడిలా పని చేసి, పార్టీ విజయానికి దోహదపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు.కార్యకర్తల సమావేశంలో సింగిల్ విండో చైర్ మెన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు విజయ్, జనార్ధన్, శేఖర్, వెంకటయ్య, శివ, నాగరాజు, తిప్పరెడ్డి, చెన్న రెడ్డి తదితరులు ఉన్నారు

# రిజర్వేషన్లపై ఏకాభిప్రాయం అయినా కోర్టుకు వెళ్లారన్న మంత్రి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కమిటీ ద్వారా సమీక్షించి క్యాబినెట్ అనుమతి తీసుకొని దాన్ని అసెంబ్లీలో పెట్టి అన్ని రాజకీయాల పార్టీల ఏకగ్రీవ నిర్ణయంతో చటాన్ని గవర్నర్‌కు పంపించామని తెలిపారు. గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. అయితే దీనిపై కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్తున్నారని మండిపడ్డారు.రాష్ట హైకోర్టులో వాదనలు జరిగాయని. ఎన్నికల నోటిఫికేషన్‌కు వెళ్లొచ్చని చెప్పారని మంత్రి వెల్లడించారు. హైకోర్టులో ఈకేసుపై 8వ తేదీ విచారణ జరగాల్సి ఉందని. ఈ లోపే వారు సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. న్యాయబద్ధంగా సుప్రీం కోర్టులో వాదనలు వినిపిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీ వచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.కాగా.. 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో విచారణ జరుగనుంది. సుప్రీంలో వాదనలకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలంగాణ తరపున సింగ్వి , దవే వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు బట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని పిటిషన్ దాఖలైంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ముందు కేసు విచారణ రానుంది.



# కాంగ్రెస్‌ను ఓడించేందుకు యూరియా సమస్యలు చాలు

**నర్సింహులపేట అక్టోబర్ 6 :** రైతుల కష్టకాలంలో ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యూరియా ఒక్కటే కాంగ్రెస్‌ను ఓడిస్తుందని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా నర్సిం హులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమా వేశం మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లా డుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికలు జరిపే ఉద్దేశం లేదని ఆరోపించారు.శాసనసభ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీ అభివృ ద్ధి కోసం బడ్జెట్లో 20 కోట్లు కేటాయిస్తామని ఎన్నికల తీర్మానం చేసి ఆ ఊసే మరిచారని దుయ్యాబ ట్టారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు జిఓ ద్వారా ఇచ్చి ఎన్నికలకు వెళితే రాష్ట్రపతి, కేంద్రానికి తీర్మానం ఎందుకు పంపారని, ఇది తెలివి తక్కువ తనానికి నిదర్శనమని అన్నారు. నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో ఎంపీపీ జడ్పీటీసీలను బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని తెలిపారు. యూరియా కోసం పొద్దుగూకల నుండి తెల్లవా రుజాము వరకు భార్యాభర్తలు జాగారం చేయా ల్సిన పరిస్థితి దాపురించాయని, మార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ఓటు అడికేందుకు గ్రామాల్లోకి వెళితే మహిళలు చీపురు కట్టతో కొట్టే రోజులు వచ్చా యని అన్నా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు జాటో దేవేందర్, మధుసూదన్ రెడ్డి, సువీర్ రెడ్డి, రవి నరసింహారెడ్డి, ఖాజామియా, వెంకన్న, కిషన్ నాయక్, శీను, రామన్న, నర్సయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.



# కాంగ్రెస్ - బీఆర్ఎస్ మధ్య కార్డుల వార్

**హనుమకొండ, అక్టోబర్ 6:** కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య కార్డుల వార్ నడుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు కౌంటర్‌గా కాంగ్రెస్ 'ధోఖా కార్డు' విడుదల చేసింది. హనుమకొండ కాంగ్రెస్ కార్యాలయంలో బీఆర్ఎస్ కా ధోఖా కార్డును కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీ, నేతలు (సోమవారం) విడుదల చేశారు. బీఆర్ఎస్ గతంలో హామీలు ఇచ్చి అమలు చేయని పనులతో ధోఖా కార్డును కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీ కడియం కావ్య, నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లా డుతూ... కేటీఆర్‌కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అవినీతిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని.. కేటీఆర్ సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు.'మీ ఇంటి బిడ్డ కవిత వేసిన ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదు. మాకు ఓటేసి గెలిపించిన ప్రజలకు మేము జీవిత కాలం బాకీ ఉన్నాం. బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతే జరిగి ంది. అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడ్డారు. బీఆర్ఎస్ నేతలను చూసి స్టువార్టుపురం దొంగలు సిగ్గుపడుతున్నారు. బీఆర్ఎస్ పాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ధోఖా బాజ్ కార్డు విడుదల చేస్తున్నాం. కాంగ్రెస్ క్యాడర్ అంతా ఈకార్డును డౌన్ లోడ్ చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్–1 అభ్యర్థులు 3 కోట్ల రూపాయలు ఇచ్చారని తప్పుడు ప్రచారం చేసిన దద్దమ్మలు బీఆర్ఎస్ నేతలు. మేం చెప్పిన మాటల్లో వాస్తవం లేకుంటే మాకు శిక్ష వేయండి' అంటూ నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయిని నాగరాజు మాట్లాడుతూ.. 'మమ్మల్ని చార్ సౌ బీస్ అంటుండు... వాళ్ల ఇంటిలోనే డెకాయిట్లు ఉన్నారు. లిక్కర్ స్కామర్స్ ఉన్నారు. టిల్లుగాడు ఆస్ట్రేలియాలో వందల ఎకరాలు కొన్నాడని సమాచారం. అందుకే మేము బీఆర్ఎస్‌కా ధోఖా బాజ్ కార్డు విడుదల చేసినం. దీన్ని కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలి' నాయిని నాగరాజు అంటూ పిలుపునిచ్చారు..




# బీజేపీ ఎంపీలకు హరీష్ సవాల్

**హైదరాబాద్, అక్టోబర్ 6:** తెలంగాణ బీజేపీ ఎంపీలకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని విమర్శించారు. బీజేపీది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ కాదు పూరా బక్వాస్ అంటూ వ్యాఖ్యలు చేశారు. వడ్లకో నీతి.. గోధుమలకో నీతా అని తెలంగాణ బీజేపీ ఎంపీలకు అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చని.. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుందన్నారు. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుందని మాజీ మంత్రి ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తోందని వ్యాఖ్యలు చేశారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్‌లో రాసుకుంటామని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతామని హెచ్చరించారు. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు కటింగ్ మాస్టర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జేబులో కత్తెర పెట్టుకొని కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడం ఇదే రేవంత్ పని అని అన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్ మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు ఎలా తీసుకువెళున్నారని నిలదీశారు. కేసీఆర్ చెమట ఓడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పుకొచ్చారు.మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా అంటూ మండిపడ్డారు. తలకిందులుగా తప్పస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ప్రజలు నమ్మరన్నారు. సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చారు కేసీఆర్ అని తెలిపారు. త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలని జనాలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్‌లకు విలువ లేకుండా చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని.. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారని ఆరోపించారు. రెండు నెలల పింఛన్ ఎగ్గొట్టారన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతీ గ్రామంలో పంచాలని నేతలు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రేవంత్ ఎన్నికల ముందు రజినీకాంత్.. తర్వాత గజినికాంత్‌లా అయ్యారంటూ సెటైర్ విసిరారు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసీ సుందరీకరణ కోసం నిధులు ఉంటాయని.. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవని ఆయన అన్నారు.కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారన్నారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.



# కూతురి పెళ్లి కోసం భూమి అమ్మాలనుకున్నా ఎవరూ కొంటలేరు

**హైదరాబాద్:** ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కరోనా కంటే కూడా ఘోరంగా ఉంది. దీని కారణంగా రాష్ట్రం దివాలా తీసింది రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. హైదరాబాద్ నగరంలో ఒక్క ప్లాట్ కూడా అమ్మకాలు జరగడం లేదు. కూతురి పెళ్లి కోసం రైతు భూమి అమ్మాలనుకున్నా కూడా.. దాన్ని కొనేవారే లేరు.." అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పాలనా విధానాలు, ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావంపై బీఆర్ఎస్ శాసనసభ్యులు, మాజీ మంత్రి మల్లారెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆయన వ్యాఖ్యలు గత ప్రభుత్వ పాలనను, ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ.. రాబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులకు రాజకీయ దిశానిర్దేశం చేశారు.రేవంత్ రెడ్డి పాలనపై మల్లారెడ్డి విమర్శలు .ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలన తీరు కరోనా మహమ్మారి సమయంలో ఉన్న పరిస్థితుల కంటే అధ్వాన్నంగా తయారైందని ఘాటుగా విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమం కారణంగా రైతులు, యువత గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అయితే.. గత 22 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర పరిస్థితి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న మాదిరిగా మారిందని, ఎక్కడికక్కడ ఘోరాలు కనిపిస్తున్నాయని విమర్శించారు.రియల్ ఎస్టేట్ రంగం పతనం.మల్లారెడ్డి ప్రధానంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంపై దృష్టి సారించారు. నగరంలో ఒక్క ప్లాట్ కూడా అమ్మకం కావడం లేదు, అపార్ట్‌మెంట్‌లో ఒక గజం కూడా కదలడం లేదన్నారు. రైతు కుమార్తె వివాహం కోసం భూమి విక్రయించాలనుకున్నా.. కొనుగోలుదారులు లేరు.. అంటూ ఆయన రియల్ ఎస్టేట్ ఎంత ఘోరంగా పడిపోయిందో వివరించారు. కరోనా కష్టకాలంలో కూడా వ్యాపారాలు నడిచాయని.. డబ్బు చలామణి జరిగిందని.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో అసలు డబ్బు ఎక్కడా కనిపించ డం లేదని... ఇది ఏదో మాయమైనట్టు లేదా మంత్రం చేసినట్టుగా ఉందని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు.గతంలో హైదరాబాద్‌ను సింగపూర్, న్యూయార్క్ లాగా ప్రపంచమంతా చూసేదని.. ఎత్తైన భవనాలు అమ్ముడయ్యేవని, ఫైనాన్షియల్ సిటీగా రింగ్ రోడ్డు వెంబడి అభివృద్ధి చెందిందని మల్లారెడ్డి గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అదే బిల్డర్లు కష్టాల్లోకి వెళ్లిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, మోసాలను గమనించాలని మల్లారెడ్డి రాజకీయ పిలుపు ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయ కుండా.. ఓటుతోటే వారికి బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు దిశాని ర్దేశం చేశారు.కాంగ్రెస్ మోసాలు ప్రజలకు పూర్తిగా అర్థమయ్యా యని, ఇంటింటికి వెళ్లి ప్రజలు కాంగ్రెస్ నాయకులను సూచించారు.'జై తెలంగాణ, జై కేసీఆర్' అంటూ మల్లారెడ్డి తమ ప్రసంగాన్ని ముగించారు.



# ఆయుధ విరమణపై మల్లోజుల కీలక ప్రకటన






**హైదరాబాద్, అక్టోబర్ 6:** సాయుధ పోరాట విరమణపై మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ మేరకు పార్టీ క్యాడర్‌కు లేఖ రాశారు. ఇందులో పార్టీ అధికార ప్రతినిధి జగన్‌కు కౌంటర్ ఇచ్చారు మల్లోజుల. పార్టీలో అంతర్గతంగా చర్చించిన తర్వాతే ఆయుధాలు వీడాలని పేర్కొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి బతికున్నప్పుడే తీసుకున్న నిర్ణయం అంటూ లేఖలో వెల్లడించారు. పార్టీ చేసిన కొన్ని తప్పుల వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నారు. ఉద్యమం ఓటమి పాలు కాకుండా కాపాడలేకపోయామంటూ క్షమాపణలు చెప్పారు.పార్టీ క్యాడర్‌ను కాపాడుకొని అనవసర త్యాగాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని మల్లోజుల పిలుపునిచ్చారు. మావోయిస్టు పార్టీ ఇప్పటి వరకు కొనసాగించిన పంథా పూర్తిగా తప్పిదమే అని అంగీకరించారు. తప్పుల నుంచి గుణ పాఠాలు నేర్చుకోవడం అంటే టీకా లాంటిదని సూచించారు. వర్తమాన ఫాసిస్టు పరిస్థితులలో మావోల లక్ష్యాన్ని నెరవేర్చలేమన్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని క్యాడర్‌కు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో పట్టుబడి ఎలి లిల్లీ సంస్థకు సీఎం అభినందనలు

**హైదరాబాద్, అక్టోబర్ 6:** ఐసీసీసీలో సీఎం రేవంత్ రెడ్డితో ఎలి లిల్లీ సంస్థ ప్రతినిధులు (సోమవారం) భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో 9 వేల కోట్లతో మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్, క్వాలిటీ సెంటర్ ఏర్పాటు చేయడానికి ఎలి లిల్లీ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో ఎలి లిల్లీ సంస్థను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. తెలంగాణపైన నమ్మకం వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీ అని.. పరిశ్రమలు పెట్టే వారికి తెలంగాన ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తోందనని అన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకురావడంతో ఫార్మా హబ్‌గా మారిందన్నారు. హైదరాబాద్‌లో అనేక దిగ్గజ ఫార్మా కంపెనీలు ఉన్నాయన్నారు.40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లో ఉత్పత్తి అవుతున్నాయని.. కోవిడ్ వ్యాక్సిన్‌లు హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అయ్యాయని తెలిపారు. ఫార్మా పాలసిని తమ ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. జినోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జినోమ్ వ్యాలీకి కావాల్సిన టెక్నికల్ సపోర్ట్ అందిస్తామన్నారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఫార్మ్‌కు సంబంధించిన అనేక మంది ప్రముఖులు స్కిల్ యూనివర్సిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎలి లిల్ లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి హాజరయ్యారు.




# ట్వీట్‌కు స్పందించిన కేటీఆర్ విద్యార్థికి సాయం

**హనుమకొండ, అక్టోబర్ 6:** పేద విద్యార్థిని ఆదుకున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వరంగల్ జిల్లా పెద్దమ్మగడ్డకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి గణేష్ ట్వీట్‌కు మాజీ మంత్రి స్పందించారు. గణేష్ చదువుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేస్తూ.. తక్షణ సాయం కింద లక్షా యాభై వేల రూపాలయను విద్యార్థికి పంపించారు కేటీఆర్. ఆ పేద విద్యార్థి కలను నెరవేర్చేందుకు మాజీ మంత్రి తన వంతు సహాయం అందజేశారు.పెద్దమ్మగడ్డ గ్రామానికి చెందిన విద్యార్థి గణేష్ సరస్వతీ పుత్రుడు. చిన్నప్పుడే తల్లిదండ్రులను, తోబుట్టువును కోల్పోయిన గణేష్ అమ్మమ్మ ఇంట్లో పెరిగాడు. చిన్నప్పటి నుంచి గణేష్ చదువులో మంచిగా రాణించేవాడు. గణేష్ మొత్తం విద్యాభ్యాసం కూడా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదవాడు. ఆ క్రమంలో ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సంపాదించాడు. అయితే ఈరోజు (ఈ నెల 6) వరకు (ట్యూషన్ ఫీజు–డిపాజిట్ )1,50,000 రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఈ అమౌంట్ చెల్లించకపోతే సీటు కోల్పోయే అవకాశం ఉంది. దీంతో పేదవాడు అయిన గణేష్ అంతమొత్తం చెల్లించలేని పరిస్థితి. గణేష్ గురించి తెలుసుకున్న కొందరు... అతడి పరిస్థితిని వివరిస్తూ కేటీఆర్‌కు ట్వీట్ చేశారు.దీనిపై మాజీ మంత్రి వెంటనే స్పందిస్తూ విద్యార్థిని ఆదుకుని.. అతడి చదువు కొనసాగేలా చేశారు. తక్షణ సహాయం కింద లక్షన్నర రూపాయలను పంపించారు. అంతేకాకుండా గణేష్ చదువు బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ చూసుకుంటుందని హామీ ఇచ్చారు. దీంతో బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్.. స్వయంగా వెళ్లి గణేష్‌కు డబ్బును అందజేశారు. గణేష్‌ను ఇవాళే కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో జాయిన్ చేసి, బాధ్యతలు తీసుకుంటామని ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ వెల్లడించారు. స్వయంగా కేటీఆర్.. తన సమస్యకు స్పందించి వెంటనే సాయం చేయడం పట్ల విద్యార్థి గణేష్ హర్షం వ్యక్తం చేశాడు. కష్టపడి చదవి డాక్టర్ అవుతానని గణేష్ స్పష్టం చేశాడు.



# ఎల్బీనగర్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ మెట్రో స్టేషన్ వద్ద కిక్కిరిసన జనం

**హైదరాబాద్:** దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చినవారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కిలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. క్యూలైన్ నుంచి ఫ్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది.మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా చెలవులు ముగియడంతో జనం హైదరాబాద్ బాట పట్టారు. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ నెకలొకన్నది. ట్రాఫిక్ సమస్య నెలకొనకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

# టమోటా రైతులను ఆదుకుంటాం ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి



టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ.18, కనిష్ఠంగా రూ.9, మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్‌కు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారపత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు . టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# యాంటీ సబ్‌మెరైన్ యుద్ధనౌక ఆండ్రోత్ జలప్రవేశం



**విశాఖపట్టణం:** భారతీయ నౌకాదళంలోకి కొత్త యుద్ధ నౌక చేరింది. యాంటీ సబ్‌మెరైన్ యుద్ధ నౌక ఆండ్రోత్‌జలప్రవేశం చేసింది. విశాఖపట్టణం నావల్ డాక్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో ఆ యుద్ధ నౌకను కమిషన్ చేశారు. ఆండ్రోత్ యుద్ధ నౌక ద్వారా యాంటీ సబ్‌మెరైన్ యుద్ధ సామర్థ్యం పెరగనున్నట్లు నేవీ ఓ ప్రకటనలో పేర్కొన్నది. వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్కర్, ఈస్ట్రన్ నావల్ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్, ఇతర సీనియర్ నేవీ ఆఫీసర్లు ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ నౌకను డెవలప్ చేశారు. కోల్‌కతాకు చెందిన కంపెనీ ఈ వెసల్‌ను స్వదేశీయంగా తయారు చేసింది. నౌకలోని 80 శాతం పరికరాలు దేశీయంగా తయారైనట్లు ప్రకటనలో చెప్పారు.ఆండ్రోత్ యాంటీ సబ్‌మెరైన్ వెసల్‌లో అడ్వాన్స్‌డ్ వెపన్స్, సెన్సార్లు ఉన్నాయి. ఆధునిక కమ్యూనికేషన్ సిస్టమ్స్‌తో దీన్ని నిర్మించారు. కనిపించని శత్రువులను గుర్తించి, ట్రాక్ చేసి, ఆ తర్వాత ఆ టార్గెట్‌ను నిర్వీర్యం చేస్తుంది. సముద్ర జలాల్లో నిఘా కోసం, గాలింపు, రెస్క్యూ కోసం కూడా ఈ యుద్ధ నౌకను వాడనున్నారు.కోల్‌కతాకు చెందిన గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్(జీఆర్ఎస్ఈ) కంపెనీ దీన్ని నిర్మించింది. ఆండ్రోత్‌తో నేవీకి చెందిన ఏఎస్‌డబ్ల్యూ సామర్థ్యం పెరగనున్నట్లు నేవీ పేర్కొన్నది. ఆర్నాలా, నిస్తార్, ఉదయగిరి, నీలగిరి యుద్ధ నౌకలను నేవీ కమిషన్ చేసిన విషయం తెలిసిందే.

# తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపుల కలకలం



**తిరుపతి:** నగరంలో మరోసారి బాంబు బెదిరింపు కలకలం రేపాయి. తిరుపతిలోని ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ–మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ–మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు మెయిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు.అయితే గతంలో కూడా తిరుపతికి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితో పాటు తిరుమలను అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు..? ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా.. ? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు.

# ఏపీలో 'స్క్రబ్ టైఫస్' కలకలం




**నెల్లూరు జిల్లా :** ఏపీలో 'స్క్రబ్ టైఫస్' కేసులు నమోదయ్యాయి. నల్లిని పోలిన ఒక చిన్న కీటకం కుడితే ఈ స్క్రబ్‌టై ఫస్ బారినపడతారు. ఇది ఇళ్లలో పెద్దవాళ్లు, పిల్లలను కుడుతుంది.. కాకపోతే ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. ఇప్పటికే డెంగీ, మలేరియా వంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా.. ఇప్పుడు స్క్రబ్ టైఫస్ టెన్షన్ మొదలైంది. కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ కీటకాలు ఇప్పుడు అన్ని చోట్లకూ వ్యాపించాయంటున్నారు.ఒక కీటకం కుడితే నల్ల మచ్చ వస్తుంది. ఏడు రోజుల పాటు జ్వరం ఉంటుంది. డెంగీ లాగే కండరాల నొప్పి, తలనొప్పి, జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. చికిత్స ఆలస్యం అయితే మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌కు దారి తీసి కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. లక్షణాలను బట్టి యాంటీ బయోటిక్స్‌తో నయం చేయవచ్చు. కొన్నిసార్లు ఐసీయూ చికిత్స కూడా అవసరం అవుతుందని చెబుతున్నారు వైద్యులు. తాజాగా నెల్లూరు జిల్లాలో స్క్రబ్‌టైఫస్ కేసులు నమోదయ్యాయి. కావలి, వెంకటేశ్వరపురం, మనుబోలు, ఎన్టీఆర్‌నగర్‌లో ఈ ఏడాది 4 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. ముందస్తు జాగ్రత్తగా స్క్రబ్ టైఫస్ బాధిత కుటుంబ సభ్యులతో పాటుగా ఆ చుట్టుపక్కల వారికి ఈ వ్యాధి లక్షణాలు ఉన్నాయా? అని టెస్ట్‌లు చేస్తున్నారు. ఒకవేళ ఎవరికైనా స్క్రబ్ టైఫస్ లక్షణాలను గుర్తిస్తే వెంటనే వారి బ్లడ్ శాంపిల్స్ సేకరించి జీజీహెచ్‌కు పంపుతున్నారు. ఈ టైఫస్ జ్వరం నిర్ధారణ కోసం వీల్‌ఫెలిక్స్ పరీక్ష చేయాలని సూచిస్తున్నారు డాక్టర్లు.ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఒకవేళ ఇంట్లో పాత దిండ్లు, పరుపులు, మంచాలు, పరుపులు వంటివి తీసివేయడం మంచిదంటున్నారు. ఈ కీటకాలు రాత్రి వేళల్లో ఎక్కువగా దాడి చేసే అవకాశం ఉందంటున్నారు. అందుకే పిల్లల కాళ్లు చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయాలని సూచిస్తున్నారు. చెట్లు ఎక్కువగా ఉన్న చోట్ల, వ్యవసాయ భూముల పక్కన నివసించే వారిపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఈ పురుగులు ఎక్కువగా పొట్ట, బుగ్గలు, ఛాతి, పాదాలప కుడుతాయి అంటున్నారు.

# జగన్ హయాంలో కల్తీ మద్యంతో ప్రాణాలు తీశారు



**విశాఖపట్నం, అక్టోబర్6 :** జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీహయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని. కానీ కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా..? అని ప్రశ్నించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు హెూంమంత్రి అనిత. (సోమవారం) కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మన్యం జిల్లా గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులను అనిత పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు హెూంమంత్రి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. వైద్యుల నిపుణులతో ఒక కమిటీ వేశామని.. సమగ్రమైన విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సంధ్యారాణి (ఆదివారం) పరామర్శించారని తెలిపారు హెూంమంత్రి అనిత.కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని వ్యాఖ్యానించారు. గిరిజ న విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెటా ్టరని చెప్పుకొచ్చారు. ఎప్పటికప్పుడూ అధికారులు కూడా అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పరిశీలిస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హెూంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలి



**విజయవాడ, అక్టోబర్6 :** గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలన వైఫల్యంతో ముక్కుపచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ?128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు వైఎస్ షర్మిల. అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ?ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకం



**చింతామణి,అక్టోబర్6:** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడమట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. (సోమవారం) కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు.గోపాల గౌడ నిదర్శనం.గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు పవన్. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరిం చారు. పవన్‌ని చూడటానికి భారీగా తరలివచ్చారు అభిమానులు, ప్రజలు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు పవన్ కల్యాణ్. ఈ సందర్భగా ఆయన ప్రసంగించారు. పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశం సించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.గోపాలగౌడ.. నాకు వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశం చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి –సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.రైతులు కోసం పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారు: జస్టిస్ గోపాల గౌడతన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

# పోలవరాన్ని పూర్తి చేయడమే లక్ష్యం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక వరం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం నాడు మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులు భేటీ కానున్నారు. పోలవరం ప్రాజెక్టుపై సమీక్ష జరుగనుంది. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన నిమ్మల.. పోలవరం ఏపీకి వరం అని.. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే ప్రాజెక్టు అని పేర్కొన్నారు. పోలవరం 2014 నుంచి 2019 వరకు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 72 శాతం పూర్తయ్యిందన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో పోలవరం ప్రాజెక్టు వెనక్కి నెట్టబడిందని పేర్కొన్నారు. జగన్ పాలనలో పోలవరం విధ్వంసం అయ్యిందన్నారు మంత్రి నిమ్మల. డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయ్యిందన్నారు. గత పాలనలో పోలవరం ప్రశ్నార్థకమైపోయిందన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం సాధ్యం కాదు అనే విధంగా జగన్ వ్యవహరించారని మంత్రి నిమ్మల దుయ్యబట్టారు. సాక్షాత్తు జగన్ అసెంబ్లీలో పోలవరం గురించి చేసిన వ్యాఖ్యలు చూశామన్నారు. 2023లో ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో పోలవరం ప్రాజెక్టుని పట్టాలెక్కించి ఒక టార్గెట్ పెట్టుకొని పని చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పోలవరం ప్రాజెక్టును ఫిజికల్‌గా మూడు సార్లు సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలి ంచారని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు గతంలో రూ. 850 కోట్లు ఇచ్చామని మంత్రి వివరించారు. మళ్లీ అధికారం లోకి వచ్చిన తరువాతరూ. 900 కోట్లు ఇచ్చామని తెలిపారు.

# ఏపీ సర్కారు కసరత్తు నన్నూరులో బహిరంగ సభ, శ్రీశైలంలో రోడ్‌షోపై ఫోకస్



**కర్నూలు:** కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికా రులు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, నంద్యాల ఎస్పీ సునీల్ షేరాన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు సమావేశంలో పాల్గొన్నారు.రోడ్‌షో, సభలపై ఫోకస్‌ప్రధానమంత్రి పర్యటనసందర్భంగా కర్నూలు నగర పరిధిలో రోడ్డు షో, అలాగే నన్నూరు సమీపంలో బహిరంగ సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి వర్గం సమీక్షించింది. రోడ్డు మార్గంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్, వీఐపీ మువ్‌మెంట్ రూట్‌మ్యాప్‌పై అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి మోడీ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దర్శనం అనంతరం శ్రీశైలంలో కూడా రోడ్‌షో నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. దానికనుగుణంగా భద్రతా ఏర్పాట్లు, గెస్ట్ మేనేజ్‌మెంట్, ప్రోటోకాల్ సమన్వయంపై అధికారులు వివరాలు సమర్పించారు.వ్యాపారులతో సమావేశం కూడాపర్యటనలో ప్రధానమంత్రి జీఎస్టీ, పారిశ్రామిక రంగాలపై వ్యాపారులతో ముఖాముఖి చర్చలు జరపనున్నారని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం కర్నూలు నగరంలోని వాణిజ్య భవనాలను పరిశీలించి తగిన ప్రాంగణం ఎంపిక చేయాలని ఆదేశించారు.కర్నూలు, నంద్యాల జిల్లాల పోలీస్ అధికారులు ప్రధాని పర్యటనలో త్రిస్థాయి భద్రతా కవచం అమలు చేయనున్నట్లు తెలిపారు. రహదారు ల పరిశీలన, సీసీ కెమెరా పర్యవేక్షణ, వీఐపీ మార్గాల శుభ్రపరిచే పనులు ప్రారంభించనున్నారు. సమగ్ర ప్రణాళికకు ఆదేశాలుసమావేశంలో మాట్లాడుతూ మంత్రులు జిల్లా అధికారులకు సమన్వ యంతో, సమయపాలనతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచిం చారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా రూట్ డైవర్షన్‌లు, పార్కింగ్ ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి శాఖ ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పర్యటన జిల్లాకు ప్రతిష్ఠాత్మకం. ప్రధానమంత్రి మోడీ పర్యటనతో కర్నూలు జిల్లా మరోసారి జాతీయ దృష్టిలో నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్ట లు, పారిశ్రామిక పెట్టుబడుల ప్రకటనలు చేసే అవకాశం ఉందని వర్గాలు చెబుతున్నాయి.కర్నూలు మోడీ పర్యటన అధికార యంత్రాంగం ఫుల్ యాక్షన్‌లో సర్క్యూట్ హౌస్ సమావేశం వ్యాప్తంగాఏర్పాట్ల సన్నాహాలు వేగంగా ప్రారంభమయ్యాయి.

# జైపూర్ ప్రమాదంపై అమిత్ షా విచారం, సిబ్బంది నిర్లక్ష్యం వల్లేనని బాధితుల మండిపాటు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** జైపూర్‌లోని సవాయి మాన్ సింగ్ హాస్పిటల్ ట్రామా సెంటర్‌లో జరిగిన ప్రమాదంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. ఆస్పత్రి ఐసియు యూనిట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆరుగురు మరణించిన ఘటనపై అమిత్ షా 'ఎక్స్' లో స్పందించారు. మృతుల కుటుంబాలకు అమిత్ షా సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.సోషల్ మీడియా %శ%లో రాసిన ఒక పోస్ట్‌లో అమిత్ షా.. 'జైపూర్‌లోని సవాయి మాన్ సింగ్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదం విషాదకరం. రోగుల భద్రత, వారి చికిత్స, బాధితుల సంరక్షణ కోసం స్థానిక యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా సంతాపం. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను.' అని అమిత్ షా చెప్పారు.ఇలా ఉండగా, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం



జరిగిందని ఆరోపిస్తూ బాధిత బంధువులు ఆసుపత్రి యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వంపై తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. జనం ఆస్పత్రి వెలుపల గుమిగూడి, హాస్పిటల్ సిబ్బంది.. యాజమాన్యం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఐసియులో షార్ట్ సర్క్యూట్ గురించి తెలియజేసినప్పుడు ఆసుపత్రి సిబ్బంది ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించారని నిరసనకారులు ఆరోపించారు.. సమాచారం ఇచ్చినప్పటికీ వారు మా మాట వినలేదని వాపోయారు. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణం గా తమ ప్రియమైన వారిని కోల్పోయామని కన్నీటి పర్యంతమయ్యారు. వాళ్లు బాధ్యతగా వ్యవ హరించి ఉంటే, ప్రాణాలు పోయే పరిస్థితి ఉండేది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, ఐసియులో చేరిన రోగుల బంధువులు ఆ ప్రమాద క్షణాల్లో ఏం జరిగిందో చెప్పారు. 'స్పార్క్ వచ్చినప్పుడు, దాని పక్కన ఒక సిలిండర్ ఉంది. పొగ ఐసియు అంతటా వ్యాపించింది. దీనివల్ల అందరూ భయాందోళనకు గురై పారిపోయారు. కొందరు తమ సొంత వాళ్లని రక్షించగలిగారు, అక్కడ మంటలు ఆర్పటానికి ఎలాంటి పరికరాలు కనిపించలేదు. ఇదే చాలా మంది అనడం మాకు వినిపించింది.' అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# వరద బాధితులకు సాయం చేస్తుండగా దాడి ఎంపీకి తీవ్ర గాయాలు

**పశ్చిమ బెంగాల్ :** వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు వెళ్లిన ఓ బీజేపీ ఎంపీ కి షాకింగ్ అనుభవం ఎదురైంది. స్థానికుల దాడిలో సదరు ఎంపీ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సోమవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. బెంగాల్‌లోని మాల్దాహా లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన ఎంపీ ఖాగెన్ ముర్ము సోమవారం మధ్యాహ్నం వరద ప్రభావిత జల్పైగురి ప్రాంతంలో పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్ ఘోష్, ఇతర బీజేపీ నాయకులతో కలిసి వరద బాధితులకు సహాయ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారిపై స్థానికులు కొందరు దాడి చేశారు. ఈ దాడిలో ఖాగెన్ ముర్ము తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. బీజేపీ నేతలు వెంటనే ఎంపీని స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ దాడిని బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇది రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణమూల్ నేతల పనే అని ఆరోపించింది.



# సీజేఐ బీఆర్ గవాయ్‌పై అటాక్

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో సీజేఐ బీఆర్ గవాయ్‌పై ఓ లాయర్ తన షూ విసిరేందుకు ప్రయత్నించారు. సీజేఐ కూర్చున్న డయాస్ వద్దకు ఓ లాయర్ వెళ్లి.. తన కాలుకున్న షూను తీసి, జడ్జీ మీదకు విసిరే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఓ కేసు వాదనల సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే అక్కడే ఉన్న సెక్యూర్టీ సిబ్బంది వెంటనే కలగజేసుకుని ఆ లాయర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని బయటకు తీసుకెళ్లారు. ఆ లాయర్‌ను కిషోర్ రాకేశ్‌గా గుర్తించారు. కోర్టు రూమ్ నుంచి బయటకు తీసుకెళున్న సమయంలో.. ఆ లాయర్ సనాతన ధర్మంపై నినాదాలు చేసినట్లు తెలుస్తోంది. సనాతన్ కా అప్మాన్ నహీ సహింగే.. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదని ఆ లాయర్ అన్నారు.సీజేఐ గవాయ్ మాత్రం ఆ ఘటన పట్ల ఎటువంటి అధైర్యానికి లోనుకాలేదు. కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని కోరారు. ఇలాంటి వాటి వల్ల ఎవరూ విచలితులు కావొద్దు అని, తామేమీ చలించడం లేదని, ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని సీజేఐ గవాయ్ పేర్కొన్నారు. అయితే కొన్ని రోజుల క్రితం సీజేఐ గవాయ్.. ఓ కేసులో



చేసిన వ్యాఖ్యల వల్లే ఈ ఘటన జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఖజురహోలోని ఏడు అడుగల విష్ణు విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించాలని దాఖలు చేసిన కేసులో సీజేఐ గవాయ్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఆ కేసును ఆయన డిస్మిస్ చేస్తూ వెళ్లి ఆ దేవుడినే అడుక్కోవాలన్న కామెంట్ చేశారు. విష్ణువుకు వీరభక్తుడిని అని చెప్పుకుంటున్నావు కాదా, వెళ్లి ఆ దేవుడినే ప్రార్థించుకో, అదో ఆర్కియాలజీ సైట్ అని, దానికి ఏఎస్ఐ పర్మిషన్ అవసరం ఉంటుందని ఆ కేసులో సీజేఐ వ్యాఖ్యానించారు.ఖజురహో కేసులో సీజేఐ గవాయ్ చేసిన వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో తీవ్ర దుమారం చెలరేగింది. మతపరమైన భావాలను కించపరిచినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ వివాదానికి ఆయన తనదైన స్టయిల్‌లో తెరించారు. రెండు రోజుల తర్వాత ఓ కేసులో స్పందిస్తూ తానేమీ ఏ మతాన్ని అమర్యాదపరచలేదన్నారు. అన్ని మతాలను గౌరవిస్తానని, కేవలం సోషల్ మీడియాలోనే తన వ్యాఖ్యలు ప్రచారం అయినట్లు ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తరపున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సీజేఐకి అండగా నిలిచారు. సోషల్ మీడియాల్లో కొన్ని సందర్భాల్లో ప్రతిచర్యలు భిన్నంగా ఉంటాయన్నారు.

# 'డ్రగ్స్ ఇచ్చి అత్యాచారం చేశాడు' సహ విద్యార్థిపై ఎంబీబీఎస్ విద్యార్థిని ఫిర్యాదు

**న్యూఢిల్లీ:** ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థిని సహ విద్యార్థిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫ్రెండ్‌షిప్ పేరుతో హోటల్‌కు రప్పించి డ్రగ్స్ ఇచ్చి తనపై అత్యాచారం చేశాడని ఆరోపించింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని జింద్‌కు చెందిన 18 ఏళ్ల యువతి ఢిల్లీలోని బాబా సాహెబ్ అంబేద్కర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్నది. కాలేజీ హాస్టల్ క్యాంపస్‌లో ఆమె నివసిస్తున్నది.కాగా, తోటి మెడికల్ స్టూడెంట్ అయిన 20 ఏళ్ల యువకుడు సెప్టెంబర్ 9న స్నేహం పేరుతో ఆదర్శ్‌నగర్‌లోని హోటల్‌కు తనను రప్పించాడని ఆ యువతి తెలిపింది. హోటల్ రూమ్‌లో తనకు మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. తన ఫొటోలు తీసి, వీడియో రికార్డ్ చేసి బెదిరిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది.మరోవైపు వైద్య విద్యార్థిని ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడైన తోటి మెడికో కోసం వెతుకున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.



# కటక్‌లో మళ్లీ హింస- 25మందికి గాయాలు

**కటక్:** ఇటీవల దుర్గా మాత నిమజ్జన సందర్భంగా రెండు వర్గాలు మధ్య ఘర్షణలు జరిగిన తర్వాత ఒడిశాలోని కటక్‌లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఆదివారం బైక్ ర్యాలీకి అనుమతి నిరాకరించడంతో పోలీసులు, ఓ సంస్థ సభ్యులు మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలో 25మంది గాయపడ్డారు. వారిలో ఎనిమిది మంది పోలీసులు ఉన్నారు. దీంతో ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, 36 గంటలపాటు కర్ఫ్యూ విధించిందిశనివారం తెల్లవారుజామున కటక్‌లోని దుర్గా బజార్ ప్రాంతంలో నిమజ్జన ఊరేగింపు సమయంలో మొదటిసారిగా హింస చెలరేగింది. అర్ధరాత్రి వేళ పెద్ద శబ్దంతో పాటలు పెట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఊరేగింపులో పాల్గొన్న వారు ప్రతిఘటించడంతో హింస చెలరేగింది. ఈ గందరగోళంలో కటక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖిలారి రిషికేశ్ సహా పలువురు గాయపడ్డారు. ఆ తర్వాత పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కటక్ నగరంలో ఆంక్షలు విధించారు. ఆ తర్వాత హిందూ పరిషత్ సంస్థ ఆదివారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించడంతో మళ్లీ ఉద్రికత్త పరిస్థితులు తలెత్తాయి.బైక్ ర్యాలీకి అనుమతి నిరాకరిచడంతో ఈ ఘర్షణలు తలెత్తినట్లు కటక్ పోలీస్ కమిషనర్ సురేశ్ దేవదత్త సింగ్ తెలిపారు. 'ఆదివారం కటక్‌లో బైక్ ర్యాలీకి హిందూ పరిషత్ సంస్థ అనుమతి కోరింది. కానీ మతపరమైన ఉద్రికత్తలు



తలెత్తే ప్రమాదం కారణంగా అనుమతి ఇవ్వలేదు. అయినా ఆ సంస్థ ర్యాలీకి రావడం వల్ల భద్రతా సిబ్బంది వారికి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే ఆ సంస్థ సభ్యులు ఘర్షణలకు దిగారు. పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. అంతేకాకుండా పలు వాహనాలకు నిప్పంటించారు. దీంతో పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించి వారిని చెదరగొట్టారు. ఈ దాడిలో ఎనిమిది మంది పోలీసులతో సహా 25 మంది గాయపడ్డారు. శనివారం దుర్గామాత నిమజ్జన సమయంలో జరిగిన రాళ్ల దాడిలో ఎవరూ మరణించలేదు. నలుగురు గాయపడగా, ముగ్గురిని అదే రోజు డిశ్చార్జ్ చేశారు. ఒకరు మాత్రమే ఇంకా చికిత్స పొందుతున్నారు. ప్రాణాలు కోల్పోయారు అనేవి తప్పుడు వార్తలే. వాటిని వ్యాప్తి చేసే వారిపై చర్య తీసుకుంటాం' అని సురేశ్ దేవదత్త సింగ్ పేర్కొన్నారు.ఈ ఘర్షణలు కారణంగా 13 ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 'ఆదివారం సాయంత్రం ఘర్షలు జరగడం వల్ల ఇంటర్నెట్ సేవలను నిలిపివేశాం. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉంది. ఆదివారం సాయంత్రం సమయంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కూడా గాయపడ్డారు. అందుకే నగరంలో 24 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశాం. తక్షణమే కర్ఫ్యూ అమలు చేశాం. అవసరమైతే మరో 24 గంటలు పొడిగిస్తాం. ఇప్పటికే పది కంపెనీల పోలీసు బలగాలు మోహరించాం. అదనంగా సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ నుంచి మూడు ప్లాటూన్లు కూడా వచ్చాయి' అని తెలిపారు.శాంతి భద్రతలు కాపాడాలని సీఎం విజ్ఞప్తిఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, మాజీ సీఎం, బిజేడీ అధినేత నవీన్ పట్నాయక్ విచారం వ్యక్తం చేశారు. కటక్ నగరపు శతాబ్దాల నాటి సంస్కృతిని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'కటక్ వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన నగరం. ఇది ఐక్యతకు, మత సామరస్యానికి ప్రసిద్ధి. కొందరి చర్యల కారణంగా ఇటీవల శాంతికి భంగం కలిగింది. ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం ' అని సీఎం ఓ ప్రకటనలో తెలిపారు

# జల్‌పాయ్‌గురిలో బీజేపీ ప్రతినిధి బృందంపై దాడి. గాయపడిన ఎంపీ

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ లో భారీ వర్షాలు, వరదలు సంభవించడంతో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు వెళ్లిన బీజేపీ ప్రతినిధి బృందంపై సోమవారంనాడు దాడి జరిగింది. జల్‌పాయ్‌గురి జిల్లాలో బీజేపీ ప్రతినిధుల కాన్వాయ్‌పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో మాల్దా ఉత్తర్ ఎంపీ ఖగెన్ ముర్ము తీవ్రంగా గాయపడ్డారు. సిలిగురి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ సైతం గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం స్థానిక ఆసుపత్రికి తరలించారు. దాడిలో ఈ ఇద్దరు నేతలు ప్రయాణిస్తున్న వాహనాలు సైతం దెబ్బతిన్నాయి.టీఎంసీ పనే: బీజేపీసహాయక చర్యలు పర్యవేక్షించేందుకు వెళ్తున్న తమ పార్టీ ప్రతినిధి బృందంపై దాడి వెనుక తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఉందని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఆరోపించారు. 'టీఎంసీ గూండాలు నార్త్ మాల్దాకు రెండుసార్లు ఎంపీగా ఉన్న ఖగెన్ ముర్ముపై దాడి చేశారు. కోల్‌కతా కార్నివాల్‌లో మమతా బెనర్జీ మునిగిపోయారు. టీఎంసీ, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఏమాత్రం వరద సహాయక చర్యలను పట్టించుకోవడం లేదు. బీజేపీ నేతలు, కార్యకర్తలు మాత్రమే బాధితులను ఆదుకుంటున్నారు. టీఎంసీ బెంగాల్‌లో క్రూరత్వం రాజ్యమేలుతోంది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు.ఖగెన్ ముర్ము ఎవరు?మాల్దా ఉత్తర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఎంపీగా ఆయన రెండోసారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2006 నుంచి 2019 వరకూ హబీబ్‌పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆయన సేవలందించారు. నిజానికి ఆయన సీపీఎం సభ్యుడైనప్పటికీ 2019లో ఆయన పార్టీని విడిచిపెట్టారు. ఆ తర్వాత బీజేపీలో చేరారు



# దక్షిణ చైనా సముద్రంలో ఐఎన్ఎస్ సహ్యాద్రి మోహరింపు

**న్యూఢిల్లీ:** భారతీయ యుద్ధ నౌక ఐఎన్ఎస్ సహ్యాద్రిదక్షిణ చైనా సముద్రంలో మోహరిస్తున్నారు. గడిచిన రెండు వారాల్లో.. ఆ వివాదాస్పద జలాల్లో భారతీయ యుద్ధ నౌక సంచరించడం ఇది రెండో సారి. ప్రస్తుతం ఐఎన్ఎస్ సహ్యాద్రి మూడు రోజుల పాటు మలేషియాలో ఉన్నట్లు నేవీ ఓ ప్రకటనలో తెలిపింది. దక్షిణ చైనా సముద్రంలో ఈస్ట్రన్ ఫ్లీట్ ను డిప్లాయ్ చేస్తున్నారని, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో కూడా యుద్ధ నౌకల మోహరింపును బలపేతం చేస్తున్నట్లు నేవీ పేర్కొన్నది. ఐఎన్ఎస్ సహ్యాద్రి బాధ్యతాయుతంగా ఆపరేషనల్ డిప్లాయ్‌మెంట్‌లో పాల్గొన్నదని, ఇండో-పసిఫిక్ సముద్ర ప్రాంతంలో సెక్యూర్టీ భాగస్వామి బాధ్యతలను నిర్వర్తిస్తున్నట్లు నేవీ పేర్కొన్నది.రెండు వారాల క్రితమే మరో యుద్ధ నౌక ఐఎన్ఎస్ నిస్తార్ ఇండో పసిఫిక్ రీచ్‌లో పాల్గొన్నది.



పది రోజుల పాటు ఆ ఈవెంట్ జరిగింది. సింగపూర్ వేదికగా జరిగిన పసిఫిక్ రీచ్ విన్యాసాల్లో అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ దేశ నౌకలు కూడా పాల్గొన్నాయి. దక్షిణ చైనా సముద్ర జలాలపై చైనా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నది. అయితే మలేషియాతో పాటు మరో అయిదు దేశాలు ఆ జలాలపై చైనాతో గొడవపడుతున్నాయి. ద్వైపాక్షిక ప్రయోజనాల దృష్ట్యా.. ప్రాంతీయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయనున్నట్లు నేవీ పేర్కొన్నది.గైడెడ్ మిస్సైల్ స్టీల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ సహ్యాద్రి గతంలో రెం డు సార్లు మలేషియాకు వెళ్లింది. గుడ్‌విల్ మిషన్‌లో భాగంగా 2016లో పోర్ట్ క్లాంగ్‌కు వెళ్లింది. 2019లో సముద్ర లక్ష్మణ విన్యాసాల్లోకోట కినబాలు డాక్‌యార్డుకు వెళ్లినట్లు తెలుస్తోంది.

# ఫ్రాన్స్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం



**ఫ్రాన్స్:** ఫ్రాన్స్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఫ్రాన్స్ నూతన ప్రధానిసెబాస్టియన్ లెకోర్నూ తాజాగా రాజీనామా చేశారు. పదవి చేపట్టిన నెల రోజుల్లోనే అధికారం నుంచి ఆయన దిగిపోయారు. గత నెల జాతీయ అసెంబ్లీలో జరిగిన విశ్వాస పరీక్షలో ప్రధాని ఫ్రాంకోయిస్ బేరౌ ఓడిపోవడంతో.. సెబాస్టియన్‌ను తదుపరి ప్రధానిగా అధ్యక్షుడు ఎమ్మాన్యువల్ మాక్రన్ నియమించిన విషయం తెలిసిందే.ఆ తర్వాత సెబాస్టియన్ ప్రధాని బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాజకీయ పార్టీలతో వారాల తరబడి సంప్రదింపులు జరిపిన అనంతరం ఆదివారం తన మంత్రివర్గాన్ని కూడా నియమించారు. నేడు మంత్రివర్గం తొలి సమావేశం కూడా నిర్వహించనుంది. మంత్రివర్గాన్ని నియమించిన గంటల వ్యవధిలోనే ప్రధాని సెబాస్టియన్ రాజీనామా చేయడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఆయన రాజీనామాను అధ్యక్షుడు మాక్రన్ ఆమోదించినట్లు తెలుస్తోంది.కాగా, గత రెండేళ్లలో ఫ్రాన్స్‌లో రెండుసార్లు తాత్కాలిక ప్రభుత్వం నడిచింది. ఫ్రాన్స్ పార్లమెంట్‌లో ప్రధాని విషయంలో భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ప్రధాని నియామకం మాక్రన్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతం ఆయన వద్ద రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. కొత్త ప్రధానిని నియమించడం లేదా జాతీయ అసెంబ్లీని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించడమే. గత రెండేళ్ల నుంచి ఇదే సమస్య వస్తున్నా.. ఎన్నికలు నిర్వహించేందుకు మాత్రం దేశాధ్యక్షుడు మొగ్గు చూపలేదు. ఒకవేళ ఈసారి ఎన్నికలకు వెళ్తే, ప్రభుత్వాన్ని రద్దు చేసిన 29 నుంచి 49 రోజుల మధ్య ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీ నుంచి ప్రధాని వ్యక్తిని అధ్యక్షుడు నియమిస్తారు.

# అమెరికాతో సమస్య పరిష్కారం కావాల్సి ఉంది

**న్యూఢిల్లీ:** అమెరికా ఇటీవల కాలంలో భారత్‌పై విధించిన సుంకాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మరోసారి స్పందించారు. ఈ సుంకాల సమస్య పరిష్కారం కావాల్సి ఉందని, అందుకోసం వాషింగ్టన్‌తో చర్చలు జరుపుతున్నట్లు మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. దిల్లీలో జరిగిన కౌటిల్య ఆర్థిక సదస్సులో పాల్గొన్న ఆయన భారత్- అమెరికా మధ్య పరిణితితో కూడిన బలమైన సంబంధాలు ఉన్నాయని చెప్పారు. అయితే వాణిజ్యం, ఇంధన సహకారం విషయాల్లో ఇబ్బందులు తలెత్తినట్లు తెలిపారు.దాని వల్ల భారత్‌పై వాషింగ్టన్ విధించిన సుంకాలు అన్యాయమని బహిరంగంగా పేర్కొన్నట్లు జైశంకర్ చెప్పారు. రష్యా నుంచి చమురు దిగుమతుల నేపథ్యంలో అమెరికా రెండోవిడత సుంకాలు విధించిందని, అదే సమయంలో మాస్కోను వ్యతిరేకిస్తున్న దేశాలు కూడా అదేపని చేస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన అమెరికాతో వాణిజ్యం ఒప్పందం చేసుకోవాల్సి ఉందని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అన్నారు.'అవును,



అమెరికాతో మనకు సమస్యలు ఉన్నాయి. వాణిజ్య చర్చలు ఓ కొలిక్కి రాలేదన్నది నిజం. ఇప్పటివరకు వాణిజ్య ఒప్పందం జరగనందున మనపై సుంకాలు విధించటానికి దారితీసింది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు మనపై విధించిన రెండోవిడత సుంకాలు అన్యాయమని బహిరంగంగా చెప్పాం' అని ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.ట్రంప్ సుంకాల దాడిఇటీవల కొంతకాలం నుంచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం భారత్?ను లక్ష్యంగా చేసుకున్నారు. భారత్, చైనా దేశాలు చమురు కొనడం వల్లనే రష్యా, ఉక్రెయిన్?తో యుద్ధాన్ని కొనసాగించగలుగుతోందని తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. ఎన్నో ప్రాణాలు పోతున్నా భారత్? పట్టించుకోవడం లేదని విమర్శించారు. అయితే చైనాను ఏమీ చేయలేక, భారత్?పై సుంకాల దాడి చేశారని ఆరోపించారు.తొలుత 25 శాతం మేర ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్, తర్వాత పెనాల్టీగా మరో 25 శాతం సుంకాలు వేశారు. దీనితో భారత్?పై ఏకంగా 50 శాతం మేర సుంకాల భారం పడింది. ట్రంప్ అక్కడితో ఆగకుండా రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని భారత్?పై నిరంతరం ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. రీసెంట్?గా హెచ్? 1బీ వీసాపై సైతం లక్ష డాలర్ల ఫీజు అమలు ఉత్తర్వులపై సంతకం చేశారు.

# అమ్మాయిలూ వదల్లే పాక్ పనిపట్టిన భారత మహిళల జట్టు

### దాయాదిపై జయభేరి
### రాణించిన క్రాంతి, హర్లీన్
### వన్డేల్లో పాకిస్థాన్‌పై 12వ విజయం



**కొలంబో:** అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా నాలుగో ఆదివారం పాకిస్థాన్‌కు భారత్ చేతిలో భంగపాటు తప్పలేదు. ఇటీవలే ముగిసిన ఆసియా కప్‌లో భారత పురుషుల జట్టు మూడుసార్లు పాకిస్థాన్ జట్టును చిత్తుచేయగా తాజాగా అమ్మాయిలూ ఆ విజయ పరంపరను కొనసాగించారు. మహిళల వన్డే ప్రపంచకప్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థుల మధ్య కొలంబో వేదికగా జరిగిన పోరులో భారత్.. 88 పరుగుల తేడాతో గెలిచి జయభేరి మోగించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఉమెన్ ఇన్ బ్లూ.. బ్యాట్‌తో తడబాటుకు గురై నిర్ణీత ఓవర్లలో 247 పరుగులే చేయగలిగింది.హర్లీన్ డియోల్ (46), రిచా ఘోష్ (35) ఫర్వాలేదనిపించారు. బ్యాట్‌తో విఫలమైనా బంతితో మెరిసిన భారత్.. పాక్‌ను 43 ఓవర్లలో 159కే కట్టడిచేసింది. క్రాంతి గౌడ్ (3/20) పదునైన పేస్‌కు తోడు దీప్తి శర్మ (3/45), స్నేహ్ రాణా (2/38) స్పిన్ మాయాజాలానికి దాయాది కుదేలైంది. సిద్ర అమిన్ (81) ఒంటరిపోరాటం చేసినా ఆ జట్టును గెలిపించలేకపోయింది. కాగా వన్డేల్లో పాక్‌పై భారత్ ఆడిన 12 మ్యాచ్‌ల్లో ఇది 12వ విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లోనూ భారత్.. పాకిస్థాన్‌తో 'నో షేక్‌హ్యాండ్' విధానాన్ని కొనసాగించింది.పడుతూ లేస్తూ..మ్యాచ్ రిఫరీ షండ్రె ఫ్రిట్జ్ తప్పిదం వల్ల టాస్ భారత్ గెలిచినా పాక్ సారథి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియాకు మంచి ఆరంభమే దక్కింది. ఓపెనర్లు ప్రతీక రావల్ (31), స్మృతి మంధాన (23) 9 ఓవర్లకు 48 రన్స్ జోడించారు. కానీ స్మృతి నిష్క్రమించాక భారత బ్యాటింగ్ లైనప్ తడబడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (19) విఫలమైనా హర్లీన్, జెమీమా రోడ్రిగ్స్ (32) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. స్వల్ప వ్యవధిలో ఈ ఇద్దరూ ఔట్ అవడంతో స్కోరువేగం మందగించింది. మధ్య ఓవర్లలో రిచాను కాదని స్నేహ్ రాణాను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకుపంపినా దీప్తితో కలిసి ఆమె వేగంగా ఆడలేకపోయింది. ఆఖర్లో రిచా ఘోష్ ధనాధన్ మెరుపులతో భారత్ పోరాడగలిగే స్కోరును చేయగలిగింది. పాక్ బౌలర్లలో డయానా బేగ్ (4/69) నాలుగు వికెట్లు తీసింది.అమిన్ పోరాడినా.ఛేదనలో పాక్‌కు నాలుగో ఓవర్లోనే ఎదురుదెబ్బ తగిలింది. దీప్తి శర్మ వేసిన త్రోకు ఓపెనర్ మునీబా అలీ రనౌట్‌గా వెనుదిరిగింది. యువ సంచలనం క్రాంతి.. దాయాది జట్టుకు వరుస షాకులిచ్చింది. 8వ ఓవర్లో సదాఫ్ (6).. క్రాంతికే క్యాచ్ ఇచ్చి ఔట్ అవగా 12వ ఓవర్లో అలియా (2) దీప్తి చేతికి చిక్కింది. 10 ఓవర్లకు 25/2గా ఉన్న పాక్ 19వ ఓవర్లో 50 పరుగుల మార్కును అందుకుంది. సిద్ర, నటాలియా వికెట్లు ఇవ్వకూడదనే పట్టుదలతో మరీ నెమ్మదిగా ఆడారు.నాలుగో వికెట్‌కు ఈ జోడీ 69 రన్స్ జోడించింది. అయితే 28వ ఓవర్లో మళ్లీ బంతినందుకున్న క్రాంతి.. నటాలియాను ఔట్ చేసింది. ఆమె స్థానంలో వచ్చిన ఫాతిమా (2)ను దీప్తి పెవిలియన్‌కు పంపింది. 30వ ఓవర్లో పాక్ స్కోరు వంద పరుగులు దాటింది. సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతుండటంతో 81 బంతుల్లో అర్ధ శతకం పూర్తిచేసిన సిద్ర.. గేర్ మార్చి దూకుడుగా ఆడేందుకు యత్నించింది. కానీ మరో ఎండ్‌లో ఆమెకు అండగా నిలిచేవారే కరువయ్యారు. ఒకదశలో 143/5తో ఉన్న పాక్.. 159కు ఆలౌట్ అవడం గమనార్హం.సంక్షిప్త స్కోర్లు:భారత్: 50 ఓవర్లకు 247 (హర్లీన్ 46, రిచా 35, డయానా 4/69, ఫాతిమా 2/38)బీపాకిస్థాన్: 43 ఓవర్లలో 159 (అమిన్ 81, నటాలియా 33, క్రాంతి 3/20, దీప్తి 3/45)

# చివరిరోజు 4 పతకాలు



న్యూఢిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సను భారత్ ఘనంగా ముగించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 22 పతకాలు (6 స్వర్ణ, 9 రజత, 7 కాంస్య) సాధించి పదో స్థానంలో నిలిచింది. పోటీలకు చివరి రోజైన ఆదివారం మరో మూడు రజతాలు, కాంస్యం భారత్ ఖాతాలో చేరాయి. సిమ్రన్ శర్మ, ప్రీతి పాల్ చాంపియన్‌షిప్సలో రెండో పతకాన్ని సొంతం చేసుకొన్నారు. మహిళల 200 మీటర్ల టీ12 ఫైనల్లో సిమ్రన్ 24.46 సెకన్ల టైమింగ్‌తో రజతం సాధించింది. ఇప్పటికే 100 మీ. టీ12 కేటగిరీలో సిమ్రన్ స్వర్ణం నెగ్గిన సంగతి తెలిసిందే. ఇక, మహిళల 100 మీటర్ల టీ35 ఫైనల్లో 14.33 సెకన్లలో రేస్ పూర్తి చేసిన ప్రీతి రజతం దక్కించుకొంది. ఇదివరకే 200 మీ. టీ35 రేస్‌లో పాల్ కాంస్యం సాధించింది.పురుషుల జావెలిన్ త్రో ఎఫ్41 కేటగిరీలో 45.46 మీటర్ల దూరం విసిరిన నవ్‌దీప్ రెండో స్థానంతో రజతం అందుకొన్నాడు. పురుషుల 200 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ 23.60 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం సాధించాడు. బ్రెజిల్ 44 (15 స్వర్ణ, 20 రజత, 9 కాంస్య) పతకాలతో టాప్‌లో నిలవగా.. చైనా 52 (13-22-17), ఇరాన్ 16 (9-2-5) మెడల్స్‌తో రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి.

# 100 ఏళ్లైన బద్దలవ్వని రోహిత్ ప్రపంచ రికార్డ్



రోహిత్ గురునాథ్ శర్మ.. ఈ దిగ్గజ భారత బ్యాట్స్‌మన్ రాబోయే 100 సంవత్సరాల పాటు ప్రపంచంలోని ఏ బ్యాట్స్‌మన్ అయినా బద్దలు కొట్టలేని ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. భారత క్రికెట్ జట్టుకు "హిట్‌మన్" రోహిత్ శర్మ రూపంలో ఒక ప్రధాన ఆయుధం ఉందనే సంగతి తెలిసిందే. 38 ఏళ్ల రోహిత్ శర్మ ప్రస్తుతం ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలో 2వ స్థానంలో ఉన్నాడు.భారత క్రికెట్ నియంత్రణ మండలి సెలక్షన్ కమిటీ శుభ్‌మన్ గిల్‌ను కొత్త వన్డే కెప్టెన్‌గా నియమించింది. రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి కూడా తొలగించారు. రోహిత్ శర్మ ఇప్పుడు భారత వన్డే జట్టులో ప్రత్యేకంగా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా బరిలోకి దిగనున్నాడు. రోహిత్ గురునాథ్ శర్మ.. ఈ దిగ్గజ భారత బ్యాట్స్‌మన్ రాబోయే 100 సంవత్సరాల పాటు ప్రపంచంలోని ఏ బ్యాట్స్‌మన్ అయినా బద్దలు కొట్టలేని ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి సెలక్షన్ కమిటీ శుభ్‌మన్ గిల్‌ను కొత్త వన్డే కెప్టెన్‌గా నియమించింది. రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి కూడా తొలగించారు. రోహిత్ శర్మ ఇప్పుడు భారత వన్డే జట్టులో ప్రత్యేకంగా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా బరిలోకి దిగనున్నాడు. రోహిత్ గురునాథ్ శర్మ.. ఈ దిగ్గజ భారత బ్యాట్స్‌మన్ రాబోయే 100 సంవత్సరాల పాటు ప్రపంచంలోని ఏ బ్యాట్స్‌మన్ అయినా బద్దలు కొట్టలేని ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు.భారత క్రికెట్ జట్టుకు "హిట్‌మన్" రోహిత్ శర్మ రూపంలో ఒక ప్రధాన ఆయుధం ఉందనే సంగతి తెలిసిందే. 38 ఏళ్ల రోహిత్ శర్మ ప్రస్తుతం ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలో 2వ స్థానంలో ఉన్నాడు. ఏప్రిల్ 30, 1987న జన్మించిన రోహిత్ శర్మను ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా పరిగణిఃకతేంటానే. బంతిని కొట్టే రోహిత్ శర్మ సామర్థ్యం అతనికి "హిట్‌మ్యాన్" అనే మారుపేరును తెచ్చిపెట్టింది.భారత క్రికెట్ జట్టుకు "హిట్‌మన్" రోహిత్ శర్మ రూపంలో ఒక ప్రధాన ఆయుధం ఉందనే సంగతి తెలిసిందే. 38 ఏళ్ల రోహిత్ శర్మ ప్రస్తుతం ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలో 2వ స్థానంలో ఉన్నాడు. ఏప్రిల్ 30, 1987న జన్మించిన రోహిత్ శర్మను ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా పరిగణిఃకతేంటానే. బంతిని కొట్టే రోహిత్ శర్మ సామర్థ్యం అతనికి "హిట్‌మ్యాన్" అనే మారుపేరును తెచ్చిపెట్టింది.వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో మూడు డబుల్ సెంచరీలు చేసిన ప్రపంచ రికార్డు రోహిత్ శర్మ సొంతం. అతను ప్రపంచంలోని అత్యుత్తమ వన్డే బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా పేరుగాంచిన సంగతి తెలిసిందే. అతను వన్డే క్రికెట్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. తద్వారా ఈ ఘనత సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఈ ప్రపంచ రికార్డు 100 సంవత్సరాల పాటు బద్దలయ్యే అవకాశం లేదు. రోహిత్ శర్మ గతంలో వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. అయితే, ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం లభించిన వెంటనే, అతను అద్భుతంగా రాణించి, వరుసగా పరుగులు సాధించాడు. వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో మూడు డబుల్ సెంచరీలు చేసిన ప్రపంచ రికార్డు రోహిత్ శర్మ సొంతం. అతను ప్రపంచంలోని అత్యుత్తమ వన్డే బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా పేరుగాంచిన సంగతి తెలిసిందే. అతను వన్డే క్రికెట్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. తద్వారా ఈ ఘనత సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఈ ప్రపంచ రికార్డు 100 సంవత్సరాల పాటు బద్దలయ్యే అవకాశం లేదు. రోహిత్ శర్మ గతంలో వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. అయితే, ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం లభించిన వెంటనే, అతను అద్భుతంగా రాణించి, వరుసగా పరుగులు సాధించాడు.1. ఆస్ట్రేలియాపై 209 (బెంగళూరు): 2013లో ఆస్ట్రేలియాపై రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో తొలి డబుల్ సెంచరీ చేశాడు. నవంబర్ 2, 2013న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై రోహిత్ శర్మ 158 బంతుల్లో 209 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ తన ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 16 సిక్సర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 57 పరుగుల

# ఈ వారం రానున్న ఐదు ఐపీలోలు మొదటి రోజే సంపాదించే అవకాశం




టాటా గ్రూప్ ప్రధాన అయిన టాటా క్యాపిటల్ అక్టోబర్ 6- 8 మధ్య రూ.15,511 కోట్ల విలువైన ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ ను ప్రారంభిస్తోంది. ధరల శ్రేణి రూ.310%-%రూ.326. ఇది ఆర్థిక రంగంలో అతిపెద్ద లిస్టింగ్ ఈవెంట్‌లలో ఒకటి అవుతుంది. కంపెనీ బలమైన ఫండమెంటల్స్, విశ్వసనీయ బ్రాండ్ దీనిని మంచి దీర్ఘకాలిక పెట్టుబడి ఎంపికగా చేస్తాయి. అయినప్పటికీ లిస్టింగ్ లాభాలు స్వల్పం గా ఉండవచ్చు. ఎలక్ట్రానిక్స్ ఇండియా దక్షిణ కొరియా కంపెనీ ఎల్‌జీ భారతీయ యూనిట్ అక్టోబర్ 7 -9 మధ్య రూ.11,607 కోట్ల విలువైన ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ప్రారంభిస్తోంది. షేరు ధర ఒక్కో షేరుకు రూ.1,080రూ.1,140గా నిర్ణయించారు. దాని బలమైన బ్రాండ్ ఇమేజ్, బలమైన ఆర్థిక స్థితి, అధిక గ్రే మార్కెట్ ప్రీమియం కారణంగా ఇది 2025లో అత్యంత ఎదురుచూస్తున్న లలో ఒకటిరూబికాన్ రీసెర్చ్ ముంబైకి చెందిన రూబికాన్ రీసెర్చ్ అక్టోబర్ 9, 13 మధ్య రూ.1,377 కోట్ల (రూ.13.77 బిలియన్) ప్రారంభించనుంది. దీని ధర పరిధి రూ.461%-%రూ.485గా నిర్ణయించారు. కంపెనీ దృష్టి స్పెషాలిటీ ఫార్మాస్యూటికల్స్, ఎగుమతి మార్కెట్‌పై ఉంది. ఇది పెట్టుబడిదారుల ఆసక్తిని పెంచుతుంది.అనంతం హైవేస్ ట్రస్ట్ ఇన్విట్: నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ నిర్వహించే ఈ మౌలిక సదుపాయాల పెట్టుబడి ట్రస్ట్ (ఇన్విట్) అక్టోబర్ 7న ప్రారంభమవుతుంది. యూనిట్ ధర రూ.400గా నిర్ణయించారు. ప్రస్తుతం స్థిరంగా ఉన్నప్పటికీ, హైవేలు, రోడ్డు రంగంలో స్థిరమైన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఆకర్షణీయమైన ఎంపిక కావచ్చు.మిట్టల్ సెక్షన్స్ లిమిటెడ్ : స్ట్రక్చరల్ స్టీల్ తయారీదారు మిట్టల్ సెక్షన్స్ అక్టోబర్ 7 నుండి 9 వరకు రూ.52.9 కోట్లను ప్రారంభించనుంది. ధరల శ్రేణి రూ.136%-%రూ.143. వెల్త్ మైన్ నెట్‌వర్క్స్ ఈ ఇష్యూను నిర్వహిస్తోంది. ప్రస్తుతం స్థిరంగా ఉంది. కానీ పెట్టుబడిదారుల నుండి బలమైన డిమాండ్ ఉంటుందని భావిస్తున్నారు.

# ఖాతాదారులకు బెనిఫిట్స్ అందేలా రూల్స్ మార్చిన ఈపీఎఫ్‌వో




పీఎఫ్ ఖాతాదారులకు మరిన్ని బెనిఫిట్స్ అందించేలా, సేవలు మరింత సులభంగా పొందేలా ఈపీఎఫ్‌వో పలు రూల్స్‌ను మార్చింది. ప్రత్యేక క్లెయిమ్‌లకు సంబంధించిన ఇప్పటివరకు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఆమోదం తెలపాల్సి ఉండగా.. ఇక నుంచి అకౌంట్స్ అధికారి, సహాయ పీఎఫ్ కమిషనర్ స్థాయిలోనే పరిష్కరించేలా కొత్త రూల్ తీసుకొచ్చింది. పాత ఈపీఎస్ సర్వీసును ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థలోని సర్వీసుతో కలపడం, పీఎఫ్ అడ్వాన్సుల చెల్లింపులు, వడ్డీ లెక్కింపులో లోపాలు, అదనంగా చెల్లించిన ఈపీఎస్ తదితర 15 రకాల సర్వీసులు ఇక నుంచి అకౌంట్స్ అధికారి స్థాయిలోనే పరిష్కారం కానున్నాయి. ఈ మేరకు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్లకు కేంద్ర అదనపు పీఎఫ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇక నుంచి ఆన్‌లైన్లోనే సర్టిఫికెట్ ఉద్యోగులు ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకు మారినప్పుడు వారి గత పీఎస్ సర్వీసు, పీఎఫ్ నిల్వలు కూడా కొత్త కంపెనీలోకి బదిలీ కావాలి. అప్పుడే పింఛను సర్వీసు పెరగడంతోపాటు నిల్వలన్నీ ఒకేచోట ఉంటాయి. దీనికోసం ఈపీఎఫ్ఓ బదిలీ సర్టిఫికెట్ కే జారీ చేస్తుంది. ఇందులో పీఎఫ్ బ్యాలెన్స్, వడ్డీ, ఆ సంస్థలో పూర్తి సరీస్వు, ఉద్యోగ వివరాలన్నీ ఉంటాయి. సాధారణంగా కొత్త సంస్థకు మారినపుడు ఉద్యోగి మెంబరు పోర్టల్‌లో బదిలీ క్లెయిమ్ 'ఫారం 13' సమర్పించాలి. కొత్త కంపెనీ తొలి చందా జమ చేసే నాటికి ఆటోమేటిక్‌గా గత సర్వీసు, నిల్వలు బదిలీ అవుతాయి. ఆ తర్వాత పీఎఫ్ ట్రస్టు లేదా ఈపీఎఫ్ఓ ఫీల్డ్ ఆఫీస్ కే సర్టిఫికేట్ జారీ చేస్తుంది. ఇక నుంచి ఈ సర్టిఫికెట్ ఆన్‌లైన్లో అందరికీ అందుబాటులో ఉంటుంది. మెంబర్ పోర్టల్‌లోని ఆన్‌లైన్ సర్వీసుల్లోకి వెళ్లి క్లెయిమ్ ట్రాకింగ్‌లో 'కే' సర్టిఫికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.పార్ట్ పేమెంట్లకు అనుమతి.తుది క్లెయిమ్‌లో పార్ట్ పేమెట్లు చేసేందుకు ఈపీఎఫ్ఓ ఓకే చెప్పింది. ఇకపై పూర్తి చందా రాలేదనే కారణంతో క్లెయిమ్స్ రిజక్ట్ కావు. ఉదాహరణకు ఒక కంపెనీ ఉద్యోగి ఐదేళ్ల సర్వీసుకు మూడేళ్ల పీఎఫ్ చందాలనే చెల్లించింది. ఈలోపు ఆ ఉద్యోగి మరో కంపెనీలోకి మారారు. ఐదేళ్ల సర్వీసుకు పూర్తి చందా రాలేదన్న కారణంతో ఈపీఎఫ్ అధికారులు క్లెయిమ్ తిరస్కరిస్తున్నారు. ఇక నుంచి ఈపీఎఫ్ చట్టంలోని పేరా 10.11 పార్ట్2ఏ ప్రకారం తుది క్లెయిమ్‌లో పార్ట్ పేమెంట్లు చేయనున్నారు. అలాగే మిగతా చందా వసూలు చేసి, ఆ మొత్తాన్ని తుది పేమెంట్ కింద ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఈపీఎఫ్‌వో స్పష్టం చేసింది.యూపీఎస్ ఆదేశాలు నిలిపివేత.ఈపీఎఫ్ఓ ఉద్యోగులు యూనిఫైడ్ పింఛను పథకం(యూపీఎస్)లోకి మారేందుకు మార్చి 28న ఇచ్చిన ఆదేశాలను ఈపీఎఫ్ఓ తాత్కాలికంగా నిలిపివేసింది. యూపీఎస్‌ను సెంట్రల్ బోర్డులోని చేసే ప్రతిపాదన ఇంకా పరిశీలనలో ఉందని తెలిపింది.

# ధరాఘాతాన్ని మరువద్దు పెట్టుబడులపై ద్రవ్యోల్బణం ప్రభావమెంత




పెట్టుబడులు పెట్టే ముందు ద్రవ్యోల్బణం ప్రభావాన్ని తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. వస్తూత్పత్తులు, సేవలకు సంబంధించి పెరిగే ధరలే ద్రవ్యోల్బణాన్ని సూచిస్తాయి. కాబట్టి ద్రవ్యోల్బణం రేటు పెరిగినప్పుడు ఆయా వస్తూత్పత్తులు, సేవల ధరలు సైతం పెరిగి ఖర్చులను పెంచేస్తాయి. అలాగే ఇప్పుడు మీ చేతిలో ఉన్న సొమ్ము విలువ ఏటేటా పడిపోతూ ఉంటుంది. ఉదాహరణకు ఈ ఏడాది ద్రవ్యోల్బణం 8 శాతంగా ఉంటే. వచ్చే ఏడాది దేన్నైనా కొనాలనుకున్నప్పుడు దానికి గతంతో పోల్చితే 8 శాతం అధిక ధరను చెల్లించాల్సి వస్తుందన్నమాట. ఇలా ఇప్పుడు మీ చేతిలో ఉన్న లక్ష రూపాయలు ఏటా 8 శాతం చొప్పున విలువను కోల్పోతూ 8 ఏండ్ల తర్వాత ఎంత? ఉంటుందో చూస్తే.గుర్తుంచుకోండిఅన్ని రకాల పెట్టుబడులపై సమగ్ర రీతిలో పరిశోధించాక, మీకు సరిపోయేది ఏదో దాన్ని గుర్తించి జాగ్రత్తగా ఎంచుకోవాలి. స్వల్పకాలంలోనే పెద్ద మొత్తంలో రాబడులను అందిస్తాయన్న స్కీములను చూసి మోసపోవద్దు. ఎప్పటికప్పుడు స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టిన పెట్టుబడులను సమీక్షించుకుంటూ ఉండాలి.మీరు పెట్టిన పెట్టుబడుల ద్వారా పొందిన ఆదాయంపై పన్నులు ఏవైన చెల్లించాల్సి వస్తుందా? అన్నది ముందే దులకు దూరంగా ఉండటమే మంచిది. ఇతరుల సలహాలపై తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దు.టైమ్ ఈజ్ మనీవీలైనంత త్వరగా మీ పెట్టుబడులను ప్రారంభిస్తే అధిక లాభం. మదుపు విషయంలో సమయమే సంపదమరి. చిన్న వయసు నుంచే ఇన్వెస్ట్‌మెంట్స్‌కు శ్రీకారం చుడితే.. అవి దీర్ఘకాలం కొనసాగి ఎక్కువ రాబడులను అందించగలవు. ఉదాహరణకు మీకు 25 ఏండ్లు వచ్చేసరికి ఏడాదికి లక్షా పదివేల రూపాయలతో పెట్టుబడిని ప్రారంభించారనుకుందాం. మీకు 58 ఏండ్లు వచ్చేదాకా ఇది కొనసాగితే.. 35 ఏండ్ల వయసులో మీలాగే పెట్టుబడిని ప్రారంభించినవారితో పోల్చితే 200 శాతం అధిక సంపదను చేజిక్కించుకోవచ్చు. ఇద్దరిదీ ఒకే పథకం. ఏటా 10 శాతం రాబడు లుంటాయి. కానీ పదేండ్లు ముందు మీరు ఆ పెట్టుబడిని మొదలు పెట్టడం వల్ల 2 రెట్లు ఎక్కువగా సొమ్మును అందుకోవచ్చు. దాన్ని ఇక్కడ గమనించవచ్చు.దీన్నిబట్టి మీ పెట్టుబ డులను భవిష్యత్తులో పెరిగే ఖర్చులకు తగ్గట్టుగా పెంచుతూపోవాల్సిందే. లేకపోతే ద్రవ్యోల్బణం మీ రాబడులను తినేస్తుంది.

# లాభాలతో ప్రారంభమైన సూచీలు




బ్యాంకింగ్, ఫైనాన్సియల్ రంగాల్లో కొనుగోళ్లు దేశీయ సూచీలను లాభాల బాట పట్టిస్తున్నాయి. ఈ రెండు రంగాల్లోని పలు స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో పాటు భవిష్యత్తు ఆశాజనకంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు ఐపీవో జోష్ కూడా సూచీలను ముందుకు నడిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతన్నాయి..గత శుక్రవారం ముగింపు (81, 207)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 70 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. ఆర్బీఐ వడ్డీ రేట్ల ప్రకటన బ్యాంకింగ్ సెక్టార్‌కు పాజిటివ్‌గా మారింది. ప్రస్తుతం ఉదయం 9:45 గంటల సమయంలో సెన్సెక్స్ 161 పాయింట్ల లాభంతో 81, 368 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 48 పాయింట్ల లాభంతో 24, 943 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో బీఎస్ఈ లిమిటెడ్, డెలివరీ, మ్యాక్స్ హెల్త్‌కేర్, బజాజ్ ఫైనాన్స్, ఫోర్టిస్ హెల్త్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . సమ్మన్ క్యాపిటల్, వోడాఫోన్ ఐడియా, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, అవెన్యూ సూపర్ మార్కెట్, జిందాల్ స్టీల్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 92 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 308 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే మారకంవిలువ 88.75గా ఉంది.

# అందుకే ఆయన సూపర్ స్టార్



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.. ఈ సినిమా పై మహేష్ బాబు అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం విదేశాల్లో శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాలో మహేష్ బాబుకు జోడిగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటిస్తుందని తెలుస్తుంది. అలాగే మరికొంతమంది స్టార్స్ కూడా ఈ సినిమాలో కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల చేయాలనీ 120కి పైగా దేశాల్లో సినిమాను రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. నవంబర్ లో మహేష్ సినిమా ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయనున్నారు. ఇదిలా ఉంటే మహేష్ బాబు సినిమా కోసం ఎలాంటి సాహసం చేయడానికైనా సిద్ధంగా ఉంటారన్న విషయం తెలిసిందే.. ఓ సినిమాలో ఫైట్ సీన్ కోసం తీవ్ర జ్వరంలోనూ నీళ్లల్లో ఫైట్ చేశారట మహేష్.. ఆ సినిమా ఎదో తెలుసా.. ?మురారి.. మహేష్ బాబు కెరీర్ లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ ఇది. కృష్ణ వంశీ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎంతో పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం.. ఫ్యామిలీ ఆడియన్స్ ను ఈ సినిమా విపరీతంగా ఆకట్టుకుంది. ఈ సినిమాలో మహేష్ బాబు తన అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నాడు. అలాగే ఈ సినిమాలో సోనాలి బింద్రే హీరోయిన్ గా నటించింది. ఇక ఈ మూవీని ఇటీవలే రీ రిలీజ్ లో చేశారు కూడా.. ఫ్యాన్స్ మరోసారి మురారి సినిమాను థియేటర్స్ లో తెగ ఎంజాయ్ చేశారు.. మురారి థియేటర్ లో ఓ ఫ్యాన్ జంట పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ వీడియో తెగ వైరల్ అయ్యింది.అలాగే పలు థియేటర్స్ లో అభిమానులు అక్షింతలు కూడా పంచుకుంటూ సినిమాలో పెళ్లి సీన్ రాగానే అక్షింతలు కూడా చల్లారు. ఇదిలా ఉంటే మురారి సినిమాలో మహేష్ బాబు ఓ ఫైట్ సీక్వెన్స్ కోసం చాలా కష్టపడరట.. ఆరోగ్యం బాలేకున్నా సినిమా కోసం షూటింగ్ లో పాల్గొన్నారట మహేష్. ఈ విషయాన్నీ దర్శకుడు కృష్ణవంశీ పలు సందర్భాల్లో చెప్పారు.కృష్ణవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మురారి సినిమా జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మురారి సినిమాలో ఫస్ట్ ఫైట్ సీన్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. సినిమాలో మహేష్ కు ఇష్టమైన ఏనుగును రవిబాబు కిడ్నప్ చేసే సీన్ ఉంటుంది. ఆ ఏనుగును కాపాడే ప్రయత్నంలో విలన్స్ తో మహేష్ ఫైట్ చేస్తాడు. గోదావరి నీటిలో ఈ ఫైట్ సీన్ ఉంటుంది. అయితే ఆ ఫైట్ సీక్వెన్స్ చేసే సమయంలో మహేష్ కు తీవ్ర జ్వరం . అంత జ్వరంతో ఉన్నా కూడా మహేష్ ఆ ఫైట్ సీక్వెన్స్ చేసాడట.. అయితే ఈ ఫైట్ కు ముందు ఓ సాంగ్ కూడా ఉంటుంది. ఈ సాంగ్ కూడా నీళ్లలోనే ఉంటుంది. జ్వరాన్ని సైతం లెక్కచేయకుండా నిర్మాతకు నష్టం రాకూడదని మహేష్ ఆ షూటింగ్ చేశారట. మహేష్ డెడికేషన్ కు ఈ ఒక్క ఉదాహరణ చాలు అంటున్నారు ఫ్యాన్స్. ఇదే కాదు మహేష్ బాబు తన సినిమాల్లో చాలా సాహసాలు కూడా చేశారు. అందుకే ఆయనను డైరెక్టర్ హీరో అంటుంటారు.

# రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 రికార్డ్ టికెట్ సేల్స్




శాండల్‌వుడ్ స్టార్ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో లీడ్ రోల్‌లో నటించిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాంతార ప్రీక్వెల్ ప్రాజెక్ట్ కాంతార చాప్టర్ 1. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ క్రియేట్ చేస్తోంది.కాంతారా చాప్టర్ 1లో రిషబ్ శెట్టి మరోసారి స్టన్నింగ్ యాక్టింగ్‌తో బాక్సాఫీస్‌ను అదరగొట్టేస్తున్నాడు. గ్రిప్పింగ్ కంటెంట్‌తో వచ్చి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. ఈ మూవీకి క్రేజ్ ఎలా ఉందో చెప్పే వార్త ఒకటి షేర్ చేశారు మేకర్స్. ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫాం బుక్ మై షోలో ఇప్పటివరకు 50 లక్షల కాంతారా చాప్టర్ 1 టికెట్లు అమ్ముడుపోయాయని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక గత 24 గంటల్లోమిలియన్‌కుపై టికెట్లు బుకింగ్ అయ్యాయంటే కాంతార మేనియా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.టికెట్ సేల్స్ వరుసగా నాలుగోరోజు మిలియన్ మార్క్ దాటడం విశేషం. ఈ క్రేజ్‌తో ఇక సోమవారం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల విషయంలో కాంతార ఫీవర్ ఎలా ఉండబోతుందనేది చూడాలి. భారీ బడ్జెట్‌తో డివైన్, మిథికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జయరామ్, ప్రమోద్ శెట్టి, ప్రకాశ్ తుమినాడ్ , గుల్షన్ దేవయ్య ఇతర కీలక పాత్రలు పోషించారు.

# సినిమాలకు దూరంగా సోషల్ మీడియాతో ఫ్యాన్స్‌కు దగ్గరగా



అందం, టాలెంట్ ఉన్నా అవకాశాలకు అమడదూరంలో ఉన్న హీరోయిన్లలో అను ఇమ్మాన్యుయేల్ ఒకరు. న్యాచురల్ స్టార్ నాని నటించిన మజ్ను చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఈ చిన్నది.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. శైలజరెడ్డి అల్లుడు.. అజ్ఞాతవాసి వంటి చిత్రాల్లో స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు మాత్రం సరైన బ్రేక్ రాలేదు.అందం, టాలెంట్ ఉన్నా అవకాశాలకు అమడదూరంలో ఉన్న హీరోయిన్లలో అను ఇమ్మాన్యుయేల్ ఒకరు. న్యాచురల్ స్టార్ నాని నటించిన మజ్ను చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఈ చిన్నది.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. శైలజరెడ్డి అల్లుడు.. అజ్ఞాతవాసి వంటి చిత్రాల్లో స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు మాత్రం సరైన బ్రేక్ రాలేదు.అందం, టాలెంట్ ఉన్నా అవకాశాలకు అమడదూరంలో ఉన్న హీరోయిన్లలో అను ఇమ్మాన్యుయేల్ ఒకరు. న్యాచురల్ స్టార్ నాని నటించిన మజ్ను చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఈ చిన్నది.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. శైలజరెడ్డి అల్లుడు.. అజ్ఞాతవాసి వంటి చిత్రాల్లో స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు మాత్రం సరైన బ్రేక్ రాలేదు.దీంతో కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. చాలాకాలంగా బిగ్ స్క్రీన్ పై సందడి చేయని అను.. ఇప్పుడు సోషల్ మీడియాలో అలరిస్తుంది. అను తండ్రి తంకచన్ ఇమ్మాన్యుయేల్, ఒక ప్రముఖ మలయాళ చిత్ర నిర్మాత. చిన్నతనంలోనే నటనపై ఆసక్తి పెంచుకున్న అను, తన సినీ ప్రస్థానాన్ని బాలనటిగా మొదలుపెట్టింది.దీంతో కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. చాలాకాలంగా బిగ్ స్క్రీన్ పై సందడి చేయని అను.. ఇప్పుడు సోషల్ మీడియాలో అలరిస్తుంది. అను తండ్రి తంకచన్ ఇమ్మాన్యుయేల్, ఒక ప్రముఖ మలయాళ చిత్ర నిర్మాత. చిన్నతనంలోనే నటనపై ఆసక్తి పెంచుకున్న అను, తన సినీ ప్రస్థానాన్ని బాలనటిగా మొదలుపెట్టింది.అను తొలిసారిగా 2011లో "స్వప్న సంచారి" అనే మలయాళ చిత్రంలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత, 2016లో "యాక్షన్ హీరో బిజు" అనే మలయాళ చిత్రంతో కథానాయికగా అడుగుపెట్టింది. అదే సంవత్సరంలో తెలుగులో "మజ్ను" చిత్రంలో నాని సరసన నటించి, తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో ఆమె నటనప్రేక్షకులను మెప్పించింది.అను తొలిసారిగా 2011లో "స్వప్న సంచారి" అనే మలయాళ చిత్రంలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత, 2016లో "యాక్షన్ హీరో బిజు" అనే మలయాళ చిత్రంతో కథానాయికగా అడుగుపెట్టింది. అదే సంవత్సరంలో తెలుగులో "మజ్ను" చిత్రంలో నాని సరసన నటించి, తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో ఆమె నటనప్రేక్షకులను మెప్పించింది.తర్వాత ఆమె పవన్ కళ్యాణ్‌తో "అజ్ఞాతవాసి", అల్లు అర్జున్‌తో "నా పేరు సూర్య" వంటి తెలుగు చిత్రాలలో నటించింది, అయితే ఈ చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదు. దాంతో తమిళ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళంలో "తుప్పరివాలన్" (2017)తో అరంగేట్రం చేసిన ఈబ్యూటీ, "నమ్మ వీట్టు పిళ్లై" (2019) చిత్రంతో కమర్షియల్ విజయం సాధించింది.తర్వాత ఆమె పవన్ కళ్యాణ్‌తో "అజ్ఞాతవాసి", అల్లు అర్జున్‌తో "నా పేరు సూర్య" వంటి తెలుగు చిత్రాలలో నటించింది, అయితే ఈ చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదు. దాంతో తమిళ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళంలో "తుప్పరివాలన్" (2017)తో అరంగేట్రం చేసిన ఈబ్యూటీ, "నమ్మ వీట్టు పిళ్లై" (2019) చిత్రంతో కమర్షియల్ విజయం సాధించింది.ప్రస్తుతం అను చేతిలో పెద్దగా చెప్పుకోదగ్గ సినిమాలు లేవు. దాంతో సోషల్ మీడియాలోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. తాజాగా అను ఇమ్మాన్యుయేల్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ప్రస్తుతం అను చేతిలో పెద్దగా చెప్పుకోదగ్గ సినిమాలు లేవు. దాంతో సోషల్ మీడియాలోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. తాజాగా అను ఇమ్మాన్యుయేల్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# క్యూట్ క్యూట్ అందాలతో కవ్విస్తున్న కాయాదు లోహర్



కాయదు లోహర్.. డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. కాయదు లోహర్.. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్‌గా మారింది. తన నటనతో ఈ చిన్నది మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఆమె 2000 ఏప్రిల్ 11న అస్సాంలోని తేజ్‌పూర్‌లో జన్మించింది.కాయదు లోహర్.. డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. కాయదు లోహర్.. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్‌గా మారింది. తన నటనతో ఈ చిన్నది మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఆమె 2000 ఏప్రిల్ 11న అస్సాంలోని తేజ్‌పూర్‌లో జన్మించింది.కాయదు లోహర్.. డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. కాయదు లోహర్.. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్‌గా మారింది. తన నటనతో ఈ చిన్నది మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఆమె 2000 ఏప్రిల్ 11న అస్సాంలోని తేజ్‌పూర్‌లో జన్మించింది.ప్రస్తుతం ఈ బ్యూటీ పూణేలో నివసిస్తోంది. గతంలో కొన్ని సినిమాలు చేసినప్పటికీ ఈ చిన్నది రీసెంట్‌గా వచ్చిన డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. ఈ సినిమాలో తన అందంతో కట్టిపడేసింది ఈ వయ్యారి భామ. దాంతో కుర్రాళ్లంతా ఈమె కోసం గూగుల్‌ను గాలిస్తున్నారుప్రస్తుతం ఈ బ్యూటీ పూణేలో నివసిస్తోంది. గతంలో కొన్ని సినిమాలు చేసినప్పటికీ ఈ చిన్నది రీసెంట్‌గా వచ్చిన డ్రాగన్ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. ఈ సినిమాలో తన అందంతో కట్టిపడేసింది ఈ వయ్యారి భామ. దాంతో కుర్రాళ్లంతా ఈమె కోసం గూగుల్‌ను గాలిస్తున్నారు.నటి కాయదు లోహర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. మగిల్వేట సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాతో ఈ అమ్మడుకు అంతగా గుర్తింపు రాలేదు.నటి కాయదు లోహర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. మగిల్వేట సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాతో ఈ అమ్మడుకు అంతగా గుర్తింపు రాలేదు.డ్రాగన్ సినిమాలో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యారనే చెప్పాలి. ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ సినిమాతో ఈ అమ్మడు యూత్ లేటెస్ట్ క్రష్ అయ్యిపోయింది. అంతే కాకుండా ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ డేట్స్ కోసం దర్శకనిర్మాతలు వేయిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది.డ్రాగన్ సినిమాలో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యారనే చెప్పాలి. ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ సినిమాతో ఈ అమ్మడు యూత్ లేటెస్ట్ క్రష్ అయ్యిపోయింది. అంతే కాకుండా ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ డేట్స్ కోసం దర్శకనిర్మాతలు వేయిట్

# మూడు నెలలకు ఓసారి కొన్నేళ్లగా ఇలా జరుగుతుంది




సమంత ప్రస్తుతం రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లారు. కాస్త విశ్రాంతి తర్వాత మళ్లీ సెట్‌లో అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నారు. తన తదుపరి చిత్రం అప్డేట్ ఇచ్చారు'శుభం' చిత్రంత మాయ మాతశ్రీగా కామియో చేసి మెప్పించారు సమంత. ఆ చిత్రానికి నిర్మాతగానూ వ్యవహరించి విజయం సాధించారు. ఈ సినిమా సక్సెస్‌తో తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో వరుసగా కథా బలమైన చిత్రాలు తీయాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ దిశగా కథలు వింటూ బిజీగా ఉన్న సమంత ప్రస్తుతం రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లారు. కాస్త విశ్రాంతి తర్వాత మళ్లీ సెట్‌లో అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నారు. ఆమె తనకెంతో ఇష్టమైన ఈషా ఫౌండేషన్‌కు వెళ్తున్నారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టారు.'మళ్లీ ఆ సమయం వచ్చింది, ప్రతి మూడు నెలలకు ఓసారి నేను నిశబ్ధంలోకి వెళ్తాను. ఇలా కొన్నేళ్లగా జరుగుతోంది. నాకు పవిత్రమైన స్థలమిది. ఈ ఆనంద నిలయం నాకు రెండో ఇల్లు లాంటిది. కష్టంలో, ఎత్తుపల్లాలతో ఇబ్బంది పడుతున్న సమయంలో ఊరట కలిగించింది. ఇదే నాకు ఆనంద నిలయం' అని సమంత ఈషా ఫౌండేషన్ గురించి చెప్పుకొచ్చారు. అలాగే తన నిర్మాణంలో, కథానాయికగా న ప్రతి మూడు నెలలకు ఓసారి నేను నిశబ్ధంలోకి వెళ్తాను. ఇలా కొన్నేళ్లగా జరుగుతోంది. నాకు పవిత్రమైన స్థలమిది. ఈ ఆనంద నిలయం నిలయంటించనున్న 'మా ఇంటి బంగారం' చిత్రం అప్‌డేట్ కూడా ఇచ్చారు సామ్. ఈ నెలలో షూటి ంగ్‌కు వెళ్తునట్లు చెప్పారు. ఈ కథ విషయంలో ఎంతో ఎగ్జైటింగ్‌గా ఉన్నట్లు చెప్పారు. కొంతకాలంగా మయో సైటీస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న సమంత ఇప్పుడిప్పుడేమళ్లీ సినిమాలతో బిజీ కానున్నారు.

# ఉగ్రవాదుల దాడిలో మరణించిన

## కాంతార హీరోయిన్ తండ్రి



కన్నడ చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకున్న రుక్మిణి వసంత్ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటోంది. 'సప్త సాగరాలు దాటి' సినిమాతో పేరు తెచ్చుకున్న రుక్మిణి, తాజాగా 'కాంతార: చాప్టర్ 1' చిత్రంలో యువరాణి పాత్రలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తన నటన, అద్భుతమైన యాక్షన్ సీక్వెన్సులతో అందరినీ ఆకట్టుకుంటూ, సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తాజాగా ఆమె ఫేమ్ పెరిగిపోవడంతో నెటిజన్లు "రుక్మిణి వసంత్ ఎవరు?" అంటూ తెగ సెర్చ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్ గురించి తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.రుక్మిణి తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్ భారత సైన్యంలో అధికారిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్, సిక్కిం, పఠాన్‌కోట్, బెంగళూరు వంటి ప్రాంతాల్లో సేవలు అందించారు. 2007లో ఉరి సెక్టార్ వద్ద ఉగ్రవాదుల దాడిని ధైర్యంగా ఎదుర్కొంటూ వీర మరణం పొందారు.ఈ యుద్ధంలో ఆయన ఛాతిలో ఏకంగా ఏడు బుల్లెట్లు తగిలినట్లు సమాచారం. దేశం కోసం ప్రాణం అర్పించిన కల్నల్ వసంత్‌కు భారత ప్రభుత్వం అత్యున్నత సైనిక గౌరవం 'అశోక చక్రను ప్రదానం చేసింది. కేవలం ఏడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయిన రుక్మిణి వసంత్, తండ్రి జ్ఞాపకాలను ఆమె జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేదు. ప్రతి సంవత్సరం తండ్రి జయంతి, వర్ధంతి రోజున ఆయనను స్మరించుకుంటూ సోషల్ మీడియాలో భావోద్వేగపూరిత పోస్టులు చేస్తూ ఉంటారు.రుక్మిణి తల్లి సుభాషిణి, ప్రసిద్ధ భరతనాట్యం నర్తకి. భర్త మరణం తర్వాత 'వీర్ రత్న ఫౌండేషన్' అనే సంస్థను స్థాపించి, తనలాంటి సైనిక భార్యలకు మద్దతుగా నిలబడుతున్నారు. అంటే, రుక్మిణి తల్లిదండ్రులు ఇద్దరూ దేశం కోసం తమ జీవితాలను అంకితం చేశారు. ఇక ఇప్పుడిప్పుడే సినిమాల్లో మంచి పేరు తెచ్చుకుంటున్న రుక్మిణి వసంత్, కేవలం అందంతోనే కాకుండా తన నటనతోనూ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రంతో పాటు, యశ్ నటిస్తున్న 'టాక్సిక్' సినిమాలో నటిస్తోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794